ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 33.0
కనిష్ఠం : 27.0

పీఎం జన్‌మన్‌తో గిరిజనుల అభివృద్ధికి కృషి

» జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి

ఏలూరు సిటీ, ఆగస్టు 21 : జిల్లాలోని పీవీటీజీ (పర్టిక్యులర్లీ వల్నరబుల్ ట్రైబుల్ గ్రూప్) ఆవాసాల్లోని అర్హులైన వారందరికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల ద్వారా లబ్ధి కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. పీఎం జన్‌మన్ పథకం అమలుపై బుధవారం రాష్ట్ర ఉన్నతాధికారులు, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జేసీ ధాత్రి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, వేలేరుపాడు మండలాల్లో గిరిజనులకు ఆయా పథకాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో 86 పీవీటీజీ నివాసిత ప్రాంతాల్లో 9,347 మంది జనాభా ఉన్నారని వారిలో ఇంతవరకు 5,320 మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పూర్తయిందన్నారు. అర్హులకు ఆయుష్మాన్ భారత్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ సత్యనారాయణ, డీఎంహెచ్‌వో శర్మిష్ఠ , ట్రైబుల్ వెల్ఫేర్ డీడీ నాయుడు, గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఈఈ కుమార్, ఏపీఈపీడీసీఎల్ ఎస్‌ఈ సాల్మన్ రాజు, ఐసీడీఎస్ పీడీ పద్మావతి పాల్గొన్నారు.

సెప్టెంబరు 1 నుంచి ఏలూరులో వందే భారత్ హాల్ట్!



ఏలూరు టూ టౌన్/ఏలూరు క్రైం, ఆగస్టు 21 : విశాఖపట్నం-సికింద్రాబాద్ మధ్య నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఏలూరులో హాల్ట్ ఇవ్వాలన్న డిమాండ్ త్వరలో నెరవేరనుంది. ఈ ఏడాది సంక్రాంతి రోజున ప్రారంభమైన ఈ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నంలో బయలుదేరిన రైలు రాజమండ్రి, విజయవాడ, ఖమ్మం, వరంగల్, సికింద్రాబాద్ స్టేషన్‌లలో మాత్రమే ఆగుతుంది. తర్వాత కాకినాడ జిల్లా సామర్లకోటకు హాల్ట్ కల్పించారు. ఏలూరు ప్రజలు ఆ రైలు ఎక్కాలంటే అటు రాజమహేంద్రవరం లేదా విజయవాడ వెళ్లాల్సి వచ్చేది. అతి తక్కువ సమయంలో గమ్యస్థానాలకు చేరే ఈ రైలుకు ఏలూరులో హాల్ట్ కల్పించాలని జిల్లావాసులు చాలా కాలంగా డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి హాల్ట్ విషయమై విజ్ఞప్తి చేశారు. ఆయన కృషి ఫలించింది. ఈ మేరకు బుధవారం రైలు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ వివేక్‌కుమార్ సిన్హా బుధవారం ఉత్తర్వులు కాపీని ఎంపీకి అందజేశారు. తన విజ్ఞప్తిని మన్నించిన రైల్వే మంత్రికి, సీఎం చంద్రబాబుకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఈ రైలుకు ఏలూరు హాల్ట్ కల్పించిన ఎంపీకి జిల్లావాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రైలు ఆగే స్టేషన్లు

విశాఖపట్నం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఖమ్మం, వరంగల్, సికింద్రాబాద్.

హాల్ట్‌కు చర్యలు మొదలు

ఏలూరులో వందేభారత్ రైలు నిలుపుదల చేసేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. స్థానిక రైల్వే స్టేషన్ అధికారులకు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు అందాయి. రైలు నిలుపుదలకు, ప్రయాణీకులకు అవసరమైన సౌకర్యాలు, స్థితిగతులను పరిశీలన చేసి ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వెలువడ్డాయి. దీంతో అధికారులు రైల్వే ప్లాట్ ఫామ్, టిక్కెట్ కౌంటర్లు, ఇతర సదుపాయాలు, తదితర వాటిని పరిశీలించారు. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి ఈ రైలు అందుబాటులోకి రావచ్చని అంచనా వేస్తున్నట్టు అధికారులు ఆంధ్రజ్యోతికి చెప్పారు.



రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ వివేక్‌కుమార్ సిన్హా నుంచి ఉత్తర్వులను అందుకుంటున్న ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్

బదిలీల్లో సిఫార్సు



ఉద్యోగుల బదిలీ ప్రక్రియ ఆరంభం



- సిఫార్సు లేఖల కోసం ఎంపీ, ఎమ్మెల్యేలపై ఒత్తిళ్లు..
- మంత్రుల పేషీల్లోను ఇదే తంతు
- కోరుకున్న స్థానాలకు వెళ్లేందుకు తహతహ.. పనిలో పనిగా సామాజిక వర్గ బాణం ప్రయోగం

ఒకే స్థానంలో ఐదేళ్లు పూర్తి చేసినా, ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి వెళ్లేందుకు ఎవరైనా రిక్వెస్ట్ చేసినా అటువంటి వారి వివరాలన్నింటినీ ఈనెల 24వ తేదీలోపే నివేదిక సమర్పించాలని జిల్లా యంత్రాం గం నిర్ణయించింది. ఉద్యోగుల బదిలీల్లో భాగంగా సోమవారం నుంచే అసలు ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెలాఖరు నాటికి ఈ ప్రక్రియ ముగియనుంది. ఈలోపే ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడికక్కడ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రాతిపదికన బదిలీ ప్రతిపాదనలను కొలిక్కి తేబోతున్నారు.

(ఏలూరు- ఆంధ్రజ్యోతి ప్రతినిధి) :

ఇప్పటికే బదిలీకి అనుకూలంగా ఉన్నవారంతా తమ శాఖాధిపతులకు విన్నవించారు. ఇంకొందరేమో అదే పనిలో పడ్డారు. సాధారణంగా బదిలీల ప్రక్రియ ఈసారి 15 శాఖలకే పరిమితం కానుంది. దీంతో సిఫార్సులు పెద్ద ఎత్తున ఉండబోతున్నాయి. ఎందుకంటే ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఈ బదిలీ ప్రక్రియ యావత్తు జరగబోతుంది కాబట్టి దీనికి అనుగుణంగానే చాలాకాలం నుంచి బదిలీలపై ఉన్న నిషేధం ఎప్పుడు తొలగనుందా.. అని చాలా మంది ఎదురుచూస్తూ వచ్చారు. కూటమి ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకోవడంతో జిల్లా వ్యాప్తంగా అనేక మంది రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో జిల్లాల విభజన జరిగినప్పుడు అప్పట్లో ఎడాపెడా బదిలీలు జరిగాయి. వాటి నుంచి బయటపడేందుకు కొందరు విశ్వప్రయత్నాలు చేయగా ఇంకొందరు తాము కోరుకున్న స్థానం వెళ్ళేందుకు రాజకీయ సిఫార్సుల వైపు మొగ్గారు. మరికొందరిని తమ నియోజకవర్గాల్లో నియమించుకునేందుకు ఆనాటి మంత్రులు, ఎమ్మెల్యేలు కలెక్టర్లపై ఒత్తిడి తెచ్చారు. ఉపాధ్యాయులు సైతం లక్షలాది రూపాయలను అప్పటి వైసీపీ నేతల చేతుల్లో పెట్టి కోరుకున్న స్థానాలు పొందేందుకు ప్రయత్నించి చేతులు కాల్చుకున్నారు. ఇప్పుడు జరగబోయే బదిలీ ప్రక్రియలో కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్తలు పాటిస్తోంది. నియమ నిబంధనలకు అనుగుణంగానే బదిలీలు జరిగి తీరాలని, దీనికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రయత్నించినా, సాహసించినా చూస్తూ ఊరుకునేదిలేదని ఇప్పటికే సంకేతాలు పంపింది.

బదిలీ అయ్యేవారి సంఖ్య ?

తాజాగా ప్రభుత్వం జారీ చేసిన నియమావళి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు చకచకా పూర్తి చేయబోతున్నారు. ఈ మేరకు సోమవారం నుంచే ప్రక్రియ ఆరంభమైంది. బదిలీ ప్రక్రియలో తొలి వరుసలో ఉండేవారిలో పంచాయతీ, వార్డు సచివాలయాల సిబ్బంది ఎక్కువగా ఉండబోతున్నారు. దాదాపు మూడు వేల నుంచి ఆపైనే బదిలీ అయ్యే వారి సంఖ్య ఉండబోతుందని ఇప్పటికే అంచనా వేశారు. మొత్తం అన్ని విభాగాల్లో కలిపి రెండువేలకు పైగా, మొత్తం మీద బదిలీ అయ్యేవారి సంఖ్య ఐదు వేలకు లోబడి ఉంటుందని అంచనా. గడిచిన వైసీపీ ప్రభుత్వ హయాంలో సచివాలయాల సిబ్బంది ఏకపక్షంగా అప్పటి అధికార పక్షానికే కొమ్ముకాశారు. కొందరు సిబ్బంది అయితే పరోక్షంగా ప్రచారం చేశారు. ఇప్పుడు గ్రామ, వార్డు సచివాల యాల సిబ్బంది బదిలీల జాబితాలోకి వస్తుండటంతో ఆ మేరకు స్థానికంగా ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెరిగింది.

మనోడే.. చూడండి సార్...

ఈసారి బదిలీ ప్రక్రియలో పెద్ద ఎత్తున సిఫార్సులకే అవకాశం ఉంది. మంత్రి దగ్గర నుంచి దిగువస్థాయి ఎమ్మెల్యేల వరకు సామాజికవర్గాల వారీగా, నియోజక వర్గాల వారీగా లేఖలు పొంది వాటిని జిల్లా యంత్రాంగానికి సమర్పించేందుకు మరికొందరు ప్రయత్నిస్తున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఇంజనీరింగ్ విభాగాలన్నీ పడకేశాయి. ఎక్కడా పనులు, కాంట్రాక్టర్లు లేకపోవడంతో చేతినిండా చమురులేక ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేసే చాలామంది విలవిల్లాడారు. ఇప్పుడు ఎలాగూ కూటమి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగే అవకాశం ఉండడం, ఆ మేరకు నిధుల విడుదల ఉండబోతుండడంతో ఆ మేరకు తాము కోరుకున్న స్థానం దక్కించుకుంటే ఇక తిరుగుండదనే భావనలో ఇంకొందరు తమకు అనుకూలంగా మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉద్యోగులు కూడా ఆయా పార్టీలకు సామాజిక వర్గాల వారీగానే మద్దతు ఇవ్వడం, ఇవ్వకపోవడం ఉంటుంది. ఈసారి ఎమ్మెల్యేలు నూతనంగా ఎన్నికైన వారే ఉండడం, వీరంతా పాలనకు కొత్త అవడం, ఒకరిద్దరు మాత్రమే సీనియర్లు ఉండడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల చుట్టూనే ఇప్పటి నుంచే ప్రదిక్షణలు మొదలు పెట్టారు. అంతా ఆన్‌లైన్ ప్రక్రియలోనే బదిలీలు జరుగుతున్నా ఆ మేరకు ముందుగానే తమకు అనుకూలంగా మార్గం సుగమం చేసుకోబోతున్నారు. ఇంకోవైపు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఐదేళ్లు ఒకేచోట పనిచేసిన వారందరినీ బదిలీ చేయడం తప్పనిసరి అయినందున వీరంతా ఉన్నత స్థాయిలో సిఫార్సులకే మొగ్గుచూపుతున్నారు. రవాణాశాఖలో ఇంతకుముందు బదిలీలంటే పోటాపోటీగా ఉండేది. ఇప్పుడు ఆశాఖ దారుణంగా దెబ్బతింది. ఆఖరుకి ఏ స్థానమైనా పర్వాలేదనే ధోరణిలో చాలామంది ఉన్నారు. ఇంతకుముందైతే ఈ శాఖలో పనిచేసే ఇన్‌స్పెక్టర్లంతా కేవలం సిఫార్సులతోనే కోరిన ప్రాంతానికి బదిలీ అయ్యి తమ పంతం నెగ్గించుకునేవారు. ఈ శాఖలోను సామాజికవర్గాల ప్రాతిపదికన (మిగతా 7వ పేజీలో)

మేమేం చేశాం సార్..

ప్రభుత్వం జారీ చేసిన బదిలీ జీవోలో ప్రస్తావనలేని శాఖల్లో పనిచేసే వారంతా ఇప్పుడు లబోదిబోమంటు న్నారు. కేవలం 15 శాఖలకే బదిలీ ప్రక్రియను పరిమితం చేయడంతో మిగతా శాఖల్లో అప్పటి నుంచే కదలిక ఏర్పడింది. సమాచార పౌర సంబంధాలు, ఐటీఐ, ఫిషరీస్, ఫారెస్ట్ మినిస్టీరియల్, టెక్నికల్ స్టాఫ్, ప్లానింగ్, ట్రెజరీ, స్టేట్ ఆడిట్, పే అండ్ అకౌంట్స్, ఏపీజీఎల్ఐ, వ్యవసాయశాఖ, గ్రంథాలయాలు, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పబ్లిక్ హెల్త్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లలో మినిస్టీరియల్ సిబ్బంది, టెక్నికల్ సిబ్బంది, వెయిట్ అండ్ మెజరస్, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్, సైనిక్ వెల్ఫేర్, క్రీడా ప్రాధికార సంస్థ, సెరీకల్చర్, హార్టీకల్చర్, కో-ఆపరేటివ్, మార్కెటింగ్, ఎడ్యుకేషన్, మెడికల్, హయర్ ఎడ్యుకేషన్ వంటి శాఖలన్నింటినీ బదిలీల నుంచి మినహాయించారు. కేవలం ప్రజా సంబంధిత శాఖలకు మాత్రమే బదిలీల్లో చోటు ఇచ్చారు. దీంతో పనిలో పనిగా తమను కూడా బదిలీలకు అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదన్న వాదన ఆయా శాఖల్లో వినిపిస్తోంది. ఇప్పటికే ఈ శాఖల్లో ఐదేళ్లు పూర్తి చేసినవారి సంఖ్య భారీగానే ఉంది. ఎలాగూ ప్రభుత్వం జీవో జారీ చేసింది కాబట్టి చేసేదిలేక లోలోన అసంతృప్తితోనే వీరంతా ఉన్నారు.

గడువు ముగిసినా.. టోల్ బాదుడు



సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద టోల్‌గేట్

- సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఇదో తంతు
- 2014లోనే ముగిసిన పాత కమిటీ గడువు
- అయినా నేటికీ ఆగని టోల్‌ఫీజు వసూలు
- కుంటుపడిన పారిశ్రామిక ప్రగతి
- ఇటీవల కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన పారిశ్రామికవేత్తలు

ఏలూరు రూరల్, ఆగస్టు 21: సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో గడువు ముగిసినా టోల్‌ఫీజు వసూలు చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2014లో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన టోల్‌ఫీజు నేటికీ వసూలు చేయడం పట్ల పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అధికటోల్ ఫీజు వసూలు కారణంగా పారిశ్రామిక ప్రగతి పెరగకపోగా ఉన్న పరిశ్రమలు మూతపడే దశకు చేరుకున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమస్యపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్టు సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని పలువురు పారిశ్రామికవేత్తలు తెలిపారు. 2000 సంవత్సరానికి ముందు సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రారంభంలో 74 పరిశ్రమలు ఉండేవి. 2004లో సొసైటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం పరిశ్రమలు పెరగకపోగా తగ్గిపోయాయి. ముఖ్యంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నోటిఫైడ్ గ్రామ పంచాయతీ ఇండస్ట్రియల్ ఏరియా సొసైటీ పేరుతో టోల్ అధికంగా వసూలు చేయడం ఇందుకు కారణం. సొసైటీ పాలకవర్గం ప్రతి మూడేళ్లకు మారుతుంది. 2014తోనే గత పాలక వర్గం గడువు ముగిసిందని, ప్రస్తుతం పరిశ్రమశాఖ జోనల్ మేనేజర్ పర్యవేక్షిస్తున్నారని, అయితే సొసైటీకి ఎవరు సభ్యులో, ఎవరు ఛైర్మనో తెలియదని పారిశ్రామిక వేత్తలు అంటున్నారు. కమిటీ కాలం పూర్తయినా యథావిధిగానే నేటికీ టోల్‌ఫీజు వసూలు చేస్తుండడం వ్యాపారాలకు నష్టదాయకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోకి రావాలంటే పెద్ద ట్రాలీ లారీ ఒక ట్రిప్పుకి రూ.130, 12 టైర్ల ట్రాలీ రూ.110, 10 టైర్ల లారీ రూ.100, మినీ వ్యాన్ రూ.80, ట్రాక్టర్ రూ.60, ఆటో రూ.30 చొప్పున వసూలు చేస్తున్నారు. అర్ధరాత్రి 12 గంటలు దాటితే అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఎక్కువ శాతం ఐస్‌ఫ్యాక్టరీలు రన్ అవుతున్నాయి. గతంలో 14 ఉండగా, ప్రస్తుతం కేవలం ఏడు మాత్రమే రన్నింగ్‌లో ఉన్నాయి. అధిక టోల్ వసూళ్ల కారణంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోకి వాహనాలు రాకపోవడం కారణంగా పారిశ్రామిక ప్రగతి పూర్తిగా తగ్గిపోయింది. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో మౌలిక వసతుల కల్పనకు టోల్ వసూళ్లు చేస్తున్నా ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో మౌలిక వసతులు లేక పరిశ్రమలు ఏర్పాటుకు ఎవరూ ముందుకు రావడం లేదు. అధ్వానంగా రహదారులు (మిగతా 7వ పేజీలో)



దాడులు ఆగాలి.. రక్షణ కావాలి

కోల్‌కత్తాలోని ఆర్జీ కర్ వైద్యశాలలో పీజీ వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యను నిరసిస్తూ మహిళా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కళ్ళకు నల్లరిబ్బన్‌లు కట్టుకుని బుధవారం ఏలూరులో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. దోషులను కఠినంగా శిక్షించాలని, మహిళల రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

బంద్ సంపూర్ణం



ఏలూరు ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న దళిత నాయకులు, కార్యకర్తలు

- మూతపడిన దుకాణాలు.. నిలిచిన ఆర్టీసీ బస్సులు
- ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళిత వర్గాల నిరసన, ర్యాలీలు
- భారీగా మోహరించిన పోలీసులు
- బంద్‌లో అపశ్రుతి.. యువకుడిపై వ్యాపారి కత్తితో దాడి

ఏలూరు క్రైం/ టి.నరసాపురం, ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళిత వర్గాలు చేపట్టిన భారత్ బంద్ జిల్లాలో సంపూర్ణంగా విజయవంత మైంది. జిల్లాలో బంద్‌కు స్వచ్ఛందంగానే అన్ని ప్రాంతాల్లో వ్యాపారులు, ఇతర వాణిజ్య విభాగాల వారు విద్యాసంస్థల వారు ముందుగానే సెలవు ప్రకటించారు. టి.నరసాపురం బందంచర్లలో ఒక చిన్న వ్యాపారికి, బంద్ నిర్వాహకులకు మధ్య జరిగిన వాగ్వాదంలో ఆ వ్యాపారి ఉల్లిపాయలు కోసే కత్తితో ఒక యువకునిపై దాడికి పాల్పడిన ఘటన మినహా జిల్లావ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు జిల్లాలో బుధవారం తెల్లవారు జామున 3.30 గంటల నుంచే పోలీసులు రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, ఏలూరు ఆర్టీసీ డిపోల వద్ద పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. బంద్ నిర్వాహకులు వచ్చి బస్సులను తీయవద్దని తమ బంద్‌కు సహకరించాలని కోరడంతో ఎక్కడా బస్సులు బయటకు రాలేదు. సాయంత్రం నుంచి బస్సులను నడిపారు. జిల్లాలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అన్ని ప్రాంతాల్లోనూ యువకులు జీపులు, కారులు, మోటారు వాహనాలపై నీలి రంగు జెండాలను చేతబూని నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు. కాలేజీలు, హైస్కూళ్లు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను మూసివేయించారు. అయితే కొన్ని కాలేజీలు, విద్యాసంస్థలు ముందుగానే సెలవు ప్రకటించాయి. ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్, పవర్‌పేటలలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వే గవర్నమెంట్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగ కుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. నూజివీడులో ఎస్ఈబీ అదనపు ఎస్పీ సూర్య చంద్రరావు పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు సబ్ డివిజన్‌లో నిర్వహించారు. జంగారెడ్డిగూడెం, పోలవరం, ఏలూరు సబ్ డివిజన్లకు అద నంగా అధికారులను ఎస్పీ నియమించారు. అత్యవసర సర్వీసులకు విఘాతం కలుగకుండా బంద్ నిర్వాహకులు సహకరించారు.



ఏలూరు ఆర్ఆర్‌పేటలో మూతపడిన షాపులు

బందంచర్లలో యువకుడిపై వ్యాపారి కత్తితో దాడి

భారత్ బంద్ సందర్భంగా టి.నరసాపురం మండలం బందంచర్లలో దళిత సంఘాల నాయకులు షాపులు, హోటళ్లు మూయిస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన మారుమూడి పవన్ గ్రామంలో టీ హోటల్ నడుపుతున్న జాలాది దివాకర్‌ను హోటల్‌ను మూయాలని కోరగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈక్రమంలో దివాకర్ ఉల్లిపాయలు కోసే కత్తితో పవన్‌పై దాడి చేసి పొట్టపై పొడవడంతో తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు 108లో చింతలపూడి ప్రభుత్వాస్పత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఆ వ్యాపారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కొంతమంది యువకులు వచ్చి షాపు మూసి వేయాలంటూ దాడి చేశారంటూ ఆ వ్యాపారి ఫిర్యాదు చేయడంతో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసును డీఎస్పీ స్థాయి అధికారి విచారణ చేపట్టారు. అక్కడ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగ కుండా కొద్ది సమయం వ్యవధిలోనే ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు ఆ ప్రాంతానికి వెళ్లి ముందస్తుగా పికెట్లను ఏర్పాటు చేశారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు దళిత ఐక్యవేదిక నాయకులు కాకర్ల సత్యం, దార వీరేంద్ర, నత్త వెంకటేశ్వరరావు, నత్త రవికుమార్, గొంది రాజు తదితరులు చింతలపూడిలో ధర్నా చేపట్టారు. దివాకర్‌ను తక్షణమే అరెస్ట్ చేసి హత్యకేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడిని కాపాడి కేసును నీరు కార్చేందుకు కొంత మంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర చింతలపూడి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తిని చట్టప్రకారం అరెస్ట్ చేసి చర్యలు చేపడతామన్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పవన్


సమావేశంలో మాట్లాడుతున్న పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్

టూరిజాన్ని అభివృద్ధి చేస్తా

మంత్రి కందుల దుర్గేశ్



దేవరపల్లి, ఆగస్టు 21 : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. దేవరపల్లిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన ఎమ్మెల్యేల ఆత్మీయ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ 'ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యాటక కేంద్రానికి అనువైన గోదావరి, ప్రధాన ఆలయాలు, అటవీ ప్రాంతం, జలపాతాలు ఉన్నాయి. వీటిని కలుపుతూ టూరిజం కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం. జలపాతాల వద్ద రిసార్ట్స్ ఏర్పాటు చేస్తాం. 20 ఏళ్ల వరకు కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని అన్నారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ కొంత మంది అధికారులు వైసీపీ మబ్బుల్లో నుంచి ఇంకా బయటకు రాలేదని, వారు మారకపోతే చర్యలు దూకుడుగా ఉంటాయని హెచ్చరించారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన, టీడీపీ, బీజేపీ కలిసికట్టుగా ఉండాలని, చిన్న చిన్న సమస్యలున్నా పరిష్కరించుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, కూటమి నాయకులను నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ సువర్ణరాజు, పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. పలువురు వైసీపీ నాయకులు జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, జనసేన ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీలో చేరారు. పోలవరం, ఉంగుటూరు ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, కరాటం రాంబాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.39 కోట్లు



ద్వారకాతిరుమల ఆగస్టు 21 : చిన వెంకన్న ఆలయ హుండీ ఆదాయం భద్రతా ఏర్పాట్ల నడుమ బుధవారం సిబ్బంది లెక్కింపు నిర్వహించారు. గడిచిన 27 రోజుల కాలానికి నిర్వహించిన లెక్కింపులో స్వామి వారికి అధిక ఆదాయం సమకూరింది. నగదు రూపేణా 2 కోట్ల 39 లక్షల 96 వేల 220 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వేండ్ర త్రినాధరావు తెలిపారు. 145 గ్రాముల బంగారం, 6.019 కేజీల వెండి లభించినట్లు వివరించారు.

కొవ్వాడ రిజర్వాయర్ నుంచి 150 క్యూసెక్కుల జలాలు విడుదల



పోలవరం, ఆగస్టు 21 : పోలవరం మండలంలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు కొండవాగుల జలాలు కొవ్వాడ రిజర్వాయర్‌లోకి భారీగా చేరుకున్నాయి. దీంతో అధికారులు 150 క్యూసెక్కుల జలాలను ఒక గేటు ఎత్తి దిగువకు విడుదల చేశారు. రిజర్వాయర్‌లో నీటి మట్టం 89.95 మీటర్లకు చేరుకుందని సిబ్బంది తెలిపారు.


నవోదయ విద్యార్థినులతో ఏపీ నిట్ ఆచార్యులు

సామాజిక పురోగతికి విద్యే పునాది

తాడేపల్లిగూడెం అర్బన్, ఆగస్టు 21 : బాలికల వికాసానికి, సామాజిక పురోగతికి విద్యే పునాది అని ఏపీ నిట్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ అసోసియేట్ డీన్ డాక్టర్ వీ.సందీప్ అన్నారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పీ.దినేష్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం, చిలకలూరిపేట, ఒంగోలులోని జవహర్ నవోదయ పాఠశాలలకు చెందిన 50 మంది విద్యార్థినులు బుధవారం నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, గ్రంథాలయం, వర్క్‌షాపులను పరిశీలించారు. యంత్రాల పనితీరు, వాటి ప్రాధాన్యతను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సందీప్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతో పాటు మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, తదితర అంశాలపై పట్టు సాధించాలన్నారు. నవోదయ విద్యాలయం అధ్యాపకులు ఎం.వెంకటేశ్వరరావు, కే.మాధురి, యామిని, బీ.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.


మొక్కలు అందిస్తున్న ఉద్యాన విస్తరణ సంచాలకురాలు కరుణశ్రీ

తల్లి పేరుతో మొక్క నాటండి..

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 21: ప్రతీ ఒక్కరూ తమ తల్లిపేరుతో ఒక మొక్క నాటడం ద్వారా పర్యవరణాన్ని పరిరక్షించవచ్చని ఉద్యాన విస్తరణ సంచాలకురాలు కరుణశ్రీ సూచించారు. వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఐసీఏఆర్ సహకారంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు, నిమ్మ, వాక్కాయ, చెర్రీ మొక్కలను అందించారు. వర్సిటీ ఆవరణలో మునగ, కరోండా మొక్కలు నాటారు. శాస్త్రవేత్తలు దీప్తి, దేవి వరప్రసాదరెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ క్వార్టర్స్‌లో చోరీ

నూజివీడు టౌన్, ఆగస్టు 21: నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మంగళవారం రాత్రి అధ్యాపక సిబ్బంది నివాసం ఉండే 203, 401 క్వార్టర్స్‌లో దుండగులు తలుపులు పగులగొట్టి బంగారం, నగదు అపహరించారు. సీఎస్ఈ విభాగంలో పనిచేస్తున్న పద్మాభాయ్ అనారోగ్యంతో నూజివీడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఈసీఈ విభాగంలోని ప్రియాంక ఫంక్షన్ నిమిత్తం శ్రీకాకుళం వెళ్లారు. వీరు ఇంట్లో లేరని గుర్తించిన దుండగులు పద్మాభాయ్ ఇంట్లో రూ.1.9 లక్షల నగదు, 16 గ్రాముల బంగారం, వెండి సామగ్రి అపహరించారు. ప్రియాంక ఇంట్లో చోరీ అయిన సొత్తు ఎంతనేది తెలియలేదు. ఏలూరు నుంచి వచ్చిన క్లూస్ టీం ఆధారాలను సేకరించింది. నూజివీడు ఎస్సై రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


బంద్‌తో నిర్మానుషంగా మారిన ఏలూరు బస్టాండ్


ఏలూరులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును అడ్డుకున్న దళిత సంఘ నాయకులు

నిరసన గళం :

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి..ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళిత సంఘాలు బంద్ చేపట్టాయి. మహిళలపై అత్యాచారాలు అరికట్టాలంటూ ఏలూరులో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినూత్నంగా కళ్ళకు నల్ల రిబ్బన్‌లు కట్టుకుని ర్యాలీ చేశారు. కలెక్టరేట్ వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు.



కోల్‌కతా వైద్య విద్యార్థిని హత్యాచారంపై నిరసనగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చెట్టుకి వేలాడదీసిన తెల్లకోటుపై అరచేతి ముద్రలు



ఆలమూరులో జ్వరాల విజృంభణ

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వివిధ కారణాలతో ముగ్గురి మృతి

వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టరు నాగరాణికి ఎమ్మెల్యే పితాని ఫోన్

పెనుమంట్ర, ఆగస్టు 21 : పెనుమంట్ర మండలం ఆలమూరులో వైరల్ ఫీవర్స్ విజృంభిస్తున్నాయి. అనేకమంది విష జ్వరాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మరికొందరు ఆలమూరు పీహెచ్‌సీ (భట్లమగుటూరు)ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స చేయించుకుంటున్నారు.జ్వరాల బారిన పడి ప్రైవేట్ హాస్పటల్స్‌లో చేరిన ముగ్గురు చికిత్స పొందుతూ మరణించారు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కోరారు. లండన్ పర్యటనలో ఉన్న ఆయనకు స్థానిక నాయకులు అందించిన సమాచారంతో ఆయన స్పందించి నేరుగా అక్కడి నుంచే కలెక్టర్‌తో మాట్లాడారు.

రోగులను పరిశీలించిన తహసీల్దార్

జ్వరాలతో ఆసుపత్రిలో చేరి వివిధ కారణాలతో మృతి చెందినవారి వివరాలను పెనుమంట్ర తహసీల్దార్ రవికుమార్ వైద్యులు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు.రాజమండ్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారని స్థానికంగా మరొకరు మృతి చెందారని వైద్యులు వివరించారు వీరిలో కాలా తిరపతయ్య (37) వైరల్ ఫీవర్‌తో జాయిన్ అయి కిడ్నీ ప్రాబ్లం ఉండటం కారణంగా మృతి చెందాడని తెలిపారు సత్తి గీత (48) జ్వరంతో బాధపడుతూ తెల్ల రక్తకణాలు క్షీణించడంతో రాజమండ్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మృతి చెందినట్లు తెలిపారు.


పీహెచ్‌సీలో రోగులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రవికుమార్

దిగమర్తి వెంకట నాగలక్ష్మి (45) జ్వరంతో బాధపడుతూ గుండెపోటు కారణంగా రాజమండ్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. ఆలమూరు పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న పీడితులను పరామర్శించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. గ్రామంలో పారిశుధ్య చర్యలపై ఆరా తీశారు. పంచాయతీ కార్యదర్శి సుధారాణి, సిబ్బంది ఉన్నారు.

ఆలమూరు పీహెచ్‌సీలో 11 మందికి చికిత్స

ఆలమూరు పీహెచ్‌సీ (భట్లమగుటూరు)లో ఈ గ్రామం నుంచి రోజుకు వంద నుంచి 120 మంది వరకు వైద్య నిమిత్తం వస్తున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 11 మందికి వైద్యం అందిస్తున్నారు. ఆరుగురుకి టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు 600 నుంచి 700 మంది పరీక్షలు చేయించుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. 15 రోజులుగా వైద్యులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వైద్య సదుపాయం అందిస్తున్నా ఎందుకు జ్వరాలు అదుపులోకి రావడం లేదో వైద్యాధికారులకు అంతు చిక్కడం లేదని అంటున్నారు. దీనిపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


వరి చేల మధ్యలో చేపల చెరువు తవ్వకాలను అడ్డుకుంటున్న రైతులు

పొలాల మధ్యలో చేపల చెరువు..

మొగల్తూరు, ఆగస్టు 21: మొగల్తూరు పంచాయతీ పరిధి నక్కావారిపాలెంలో తమ చేలను అనుకుని ఆక్వా చెరువులు తవ్వుతుండటంతో సరిహద్దు వరి సాగు రైతులు తవ్వకం పనులు బుధవారం అడ్డుకున్నారు. నక్కావారి పాలెంకు చెందిన పిల్లి శ్రీనివాసరావు, వెంకట నాగరాజు, దంపనబోయిన ప్రసాద్, గుడాల బొండియ్య, గుబ్బల మహలక్ష్మీ, పిల్లి సీతామహలక్ష్మీ, కడలి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. భీమవరం మండలం వెంప గ్రామానికి చెందిన ఒకరు తమ సరిహద్దులో భూమి కొనుగోలు చేశారన్నారు. ఆ భూమిలో ఆక్వా చెరువులు తవ్వుతున్నారన్నారు. తమ చేలల్లోని మురుగు నీరు వెళ్లే బోదె మార్గం మూసివేశారని మురుగునీరు లాగే పరిస్థితి లేదన్నారు. గత రెండు మూడు పర్యాయాలుగా చెరువు తవ్వే ప్రయత్నం చేయగా తాము అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారులు తవ్వకాలు నిలిపివేశారన్నారు. మళ్లీ తమ చేలను అనుకుని ఆక్వా చెరువులు తవ్వుతుండటంతో నీటి పారుదలశాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. తమపై ఆక్వా రైతు అక్రమ కేసులు పెట్టిస్తూ బెదిరిస్తున్నారని వాపోయారు. తమకు కనీసం మురుగుబోదె సదుపాయం చూపించి చెరువు తవ్వితే అభ్యంతరం లేదని అంటున్నారు.



గుంటూరులో నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ (ఎన్‌క్యూఏఎస్) సర్టిఫికేషన్ అవార్డు అందుకుంటున్న డాక్టర్ గులాబ్ రాజ్‌కుమార్, తదితరులు

నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సర్టిఫికేషన్‌లో పశ్చిమకు మొదటి స్థానం

భీమవరం క్రైం, ఆగస్టు 21 : నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ (ఎన్‌క్యూఏఎస్) సర్టిఫికేషన్‌లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లా నిలిచిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మహేశ్వరరావు తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ భాగంగా దేశవ్యాప్తంగా అన్ని ఆరోగ్య సంస్థల్లో ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలు పాటించేందుకు వీలుగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో రోగులు పొందుతున్న సేవలు, పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది పనితీరు, మందుల నిర్వహణ తదితర నాణ్యతా ప్రమాణాలు గుర్తించి కేంద్ర బృందాలచే సర్టిఫికేషన్ ఇస్తారు. బుధవారం గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ అవార్డును జిల్లా నుంచి డాక్టర్ గులాబ్ రాజ్‌కుమార్ అందుకున్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి భానునాయక్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి సూర్యనారాయణ, వైద్య ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



ఆకివీడు, ఆగస్టు 21 : విజయవాడలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆకివీడు సమతా నగర్‌కు చెందిన కాట్నాని తారక రామారావు మృతి చెందాడు. ఆయన విజయవాడలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భార్య, తల్లిదండ్రులు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం గురువారం ఆకివీడులోని సమతానగర్‌కు మృతుదేహం తరలించవచ్చునని బంధువులు తెలిపారు. సమతానగర్‌లో విషాదచాయలు అలుముకున్నాయి.

మెరుగు పేరుతో మోసం.. బిహార్ రాష్ట్రానికి చెందిన ఏడుగురి అరెస్టు

భీమవరం క్రైం, ఆగస్టు 21 : ఈనెల 17వ తేదీన భీమవరం మండలం రాయలం గ్రామం ఉప్పుగుంట చెర్వు ప్రాంతానికి చెందిన ఒక మహిళను బంగారం, వెండి మెరుగు పేరుతో మోసం చేసిన కేసులో ఏడుగురు బిహారీలను అరెస్టు చేసినట్లు టూటౌన్ ఎస్ఐ రహ్మాన్ తెలిపారు. వివరాలోకి వెళితే ఉప్పుగుంట చెరువు ప్రాంతానికి చెందిన చిట్టి గొల్లమణి అనే మహిళ వద్దకు ఇద్దరు వ్యక్తులు బంగారం, వెండి మెరుగు పెడతామని బంగారం కొట్టేశారు. ఆమె పోలీస్‌లకు ఫిర్యాదు చేయడంత దర్యాప్తు అనంతరం బిహార్‌కు చెందిన ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతి మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు

నరసాపురం, ఆగస్టు 21 : నరసాపురం పట్టణంలోని మిషన్ హైస్కూల్ రోడ్డులో మంగళవారం అనుమానస్పద స్థితిలో మృతి చెందిన బ్లెసీ (24) కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ యాదగిరి చెప్పారు. బుధవారం బ్లెసీ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం చేయించామన్నారు. వైద్యుల నివేదిక ఆధారంగా కేసు దర్యాప్తు చేపడతామన్నారు. అండమాన్ నికోబార్‌కు చెందిన బ్లెసీ ఇటీవల తల్లితండ్రులతో కలసి పట్టణానికి వచ్చింది. మిషన్ హైస్కూల్ రోడ్డులోని పెద్దమ్మ ఇంటో ఉంటున్నది. మంగళవారం హఠత్తుగా మృతి చెందింది. ఆమె వంటిపై గాయాలున్నాయన్న వాదనలు రావడంతో బ్లెసీ పెద్దమ్మ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం చేయించారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 21: అప్పుల బాధ తాళలేక ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డ రైతు చికిత్స పొందుతూ మృతి చెందినట్టు రూరల్ ఎస్సై ప్రసాద్ తెలిపారు. మండలంలోని మాధవరానికి చెందిన పిడకా లక్ష్మణ్ (50) సన్నకారు రైతు. ఆయన పొలం సాగుచేసేందుకు బ్యాంకుల్లో అప్పులు చేసి వాటిని తీర్చలేక ఇబ్బంది పడుతూ ఉండేవాడు. లక్ష్మణ్‌కు ఇద్దరు కుమారులు. వారిద్దరికి పెళ్లిళ్లు చేశాక అప్పుల బాధ మరింత పెరిగింది. దీంతో మనస్థాపానికి గురైన లక్ష్మణ్ తన చేలకు తెచ్చిన పురుగు మందును మంగళవారం తాగాడు. బంధువులు గమనించి లక్ష్మణ్‌కు వెంటనే తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ మృతి

ఏలూరు క్రైం, ఆగస్టు 21 : రాంగ్‌రూటులో వచ్చిన లారీ మినీ వ్యాన్‌ను ఢీకొనడంతో వ్యాను డ్రైవర్ మృతి చెందాడు. పల్నాడు జిల్లా నర్సరావుపేటకు చెందిన కోటి రెడ్డి (35) నర్సారావుపేట నుంచి విశాఖపట్టణానికి మినీ వ్యాను లోడుతో వెళ్తున్నారు. బుధవారం మధ్యాహ్నం తాడేపల్లిగూడెం బైపాస్‌లో కమ్మవారి కల్యాణమండపం సమీపంలో ఒక లారీ రాంగ్‌రూటులో మినీ వ్యానుకు ఎదురుగా లారీ వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన కోటిరెడ్డిని హైవే పెట్రోలింగ్ పోలీసులు ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

బంగారం, వెండి వస్తువులు చోరీ


జంగారెడ్డిగూడెం, ఆగస్టు 21 : రాత్రి పూట నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బంగారం, వెండి వస్తువులు అపహరించుకుపోయినట్లు పట్టణానికి చెందిన పెదవేగి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జ్యోతిబసు తెలిపారు. కిరాణా, టైలరింగ్ చేసుకుంటూ పట్టణంలో జీవనం సాగిస్తున్న రాంబాబు ఈనెల 19వ తేదీ రాత్రి తన ఇంటి వద్ద కుటుంబంతో కలిసి నిద్రపోయారు. 20వ తేదీ ఉదయం రాంబాబు భార్య నిద్రలేచి చూడగా ఇంటి తలుపులు తెరచి ఉండడం చూసింది. వెంటనే చిల్డ్రన్ బెడ్‌రూమ్‌లోకి వెళ్లి చూడగా మంచం కింద బాక్సులో పెట్టిన బంగారం, వెండి వస్తువులు దొంగిలించుకుపోయినట్లు గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఐఫోన్ కొనలేదని ఎలుకల మందు తినేశాడు

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఏలూరు క్రైం,ఆగస్టు 21 :కూలి పని చేసుకుని జీవించే తల్లి దండ్రులను 17 ఏళ్ళ యువకుడు ఐ ఫోన్ కొనాలని కోరాడు. అయితే తమకు అంత స్తోమత లేదని ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నామని తర్వాత కొంటామని చెప్పారు. అయితే ఆ తల్లిదండ్రులను బెదిరించడానికి ఎలుకల మందు పేస్టు తిన్నాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఏలూరు ఎన్టీఆర్ కాలనీకి చెందిన బండా రామకృష్ణ (17) పదో తరగతి వరకూ చదివి ప్రస్తుతం మోటారు సైకిల్ మెకానిక్ పనులు నేర్చుకుంటున్నాడు. అతనికి ఒక సోదరి ఉండగా ఇటీవల వివాహం చేశారు. తనకు ఐఫోన్ కొనాలని ఇటీవల కోరాడు. అందుకు తల్లిదండ్రులు కుదరదని చెప్పారు. కొనపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ ఈనెల 13వ తేదీ ఉదయం ఎలుకలమందు పేస్టు తినేశాడు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఏలూరు రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్ఐ రాజారెడ్డి తన సిబ్బందితో గుంటూరు వెళ్లి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

ఎంపాక్స్..అప్రమత్తం



మంకీ పాక్స్‌పై వైద్య ఆరోగ్య శాఖ ముందు జాగ్రత్త

పీహెచ్‌సీ సిబ్బందికి, ఏఎన్ఎంలకు అవగాహన

జ్వరం, రొంప, వంటి నొప్పులు, శరీరంపై నీటిపొక్కులు కనిపిస్తే జాగ్రత్త అవసరం

భీమవరం టౌన్,ఆగస్టు 21 : ప్రపంచాన్ని భయపెడుతున్న ఎంపాక్స్ (మంకీ పాక్స్)పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కింది స్థాయి అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేస్తోంది. ప్రస్తుతం మన ప్రాంతంలో ఈ వ్యాధి కనిపించకపోయినప్పటికీ కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ, కేంద్రంతో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వైద్య అధికారులను ఆదేశించిన నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యాధికి సంబంధించి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై మెడికల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. వారి ద్వారా పీహెచ్‌సీ సిబ్బందికి గ్రామాల్లో ఉండే ఏఎన్ఎంలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేశారు. ఎక్కడైనా లక్షణాలు ఉన్నవారిని గుర్తిస్తే తీసుకోవలసిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.

వ్యాధి లక్షణాలు

జ్వరం, రొంప, దగ్గు, వంటినొప్పులు, చర్మం మీద నొప్పితో కూడిన దద్దుర్లు, నీటి పొక్కుల్లాంటివి కనిపిస్తాయి. తీవ్ర అలసట, గొంతులో గరగర, నొప్పి, తీవ్రంగా ఉంటాయి. జ్వరం తగ్గిన తరువాత ముఖం, చేతులు, పొట్ట, వీపు మీద, అరచేతిలో పొక్కులు వస్తే వెంటనే ఎంపాక్స్ నిర్ధారణ పరీక్షలు చేయించాలి. ఎంపాక్స్ వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రం ప్రస్తుతం తిరుపతిలో ఉందని వైద్యాధికారులు చెబుతున్నారు. దేశంలో పూణే, న్యూఢిల్లీ, హైదరాబాద్‌తో పాటు 21 చోట్ల పరీక్ష కేంద్రాలున్నాయి.

తీసుకోవలసిన జాగ్రత్తలు

ఈ వ్యాధికి గురైన వారితో సన్నిహితంగా మెలిగినపుడు సంక్రమించే అవకాశం ఉంటుంది. ఒకరి నుంచి మరొకరికి ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువ. లక్షణాలు కనిపిస్తే అటువంటి వారికి దూరంగా ఉండాలి. ఇంట్లో కుటుంబ సభ్యులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి. వ్యాధి సోకినవారి దుస్తులు, వస్తువులు విడిగా ఉంచాలి.

ప్రమాదికారి కాదు..అశ్రద్ధ వద్దు

ఈ వ్యాధి ప్రమాదికారి కాదని సకాలంలో గుర్తిస్తే సరైన వైద్యం అందితే నివారణ చెయ్యవచ్చునని వైద్యులు చెబుతున్నారు. నిర్లక్ష్యం చేస్తే ఊపిరితిత్తులకు సంబంధించి వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ముందస్తు చర్యలుగా ఐసోలేషన్ వార్డు ఏర్పాటుకు ఆదేశాలు జారీ అయ్యాయి. పరీక్ష కిట్స్ సిద్ధంగా ఉంచేలా ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఇటువంటి లక్షణాలు ఏమీ లేవని అయినప్పటికీ ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.



తాడేపల్లిగూడెంలో కమిటీ కుర్రోళ్ల సందడి

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 21: గ్రామీణ ప్రాంతాల్లో యువత లైఫ్ స్టైల్ ఆధారంగా నిర్మించిన కమిటీ కుర్రోళ్ల చిత్ర విజయానికి యువత ఆదరణే కారణమని చిత్ర నిర్మాత నిహారిక పేర్కొన్నారు. చిత్ర బృందంతో కలిసి ఆమె తాడేపల్లిగూడెంలో లక్ష్మీనారాయణ థియేటర్ వద్ద సందడి చేశారు. నిహారిక మాట్లాడుతూ చిత్ర దర్శకుడు యదువంశీ, హీరోలు తాడేపల్లిగూడెం ప్రాంతం వాళ్లేనని గుర్తుచేశారు.


కోళ్ల వ్యర్థాల వాహనాన్ని పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

కోళ్ల వ్యర్థాల వాహనం పట్టివేత

భీమడోలు, ఆగస్టు 21 : భీమడోలు మండలం లింగంపాడు ప్రాంతంలో చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలు మేతగా వేయడానికి తరలిస్తున్న వాహనాన్ని పోలీసు, రెవెన్యూ, ఫిషరీస్ అధికారులు అడ్డుకున్నారు. లింగంపాడు సమీపంలోని 120 ఎకరాల చేపల చెరువుకు మేత కోసం సుమారు నాలుగు టన్నుల కోళ్ల వ్యర్థాలను తీసుకు వెళ్లారు. చెరువులో వేయడానికి ప్రయత్నిస్తుండగా సమాచారం అందుకున్న అధికారులు అక్కడకు వెళ్లి వాహనాన్ని సీజ్ చేసి వ్యర్థాలను డంపింగ్ యార్డులో పూడ్చి పెట్టారు. చెరువు సాగు చేస్తున్న గంటా మోహనరావుపై కేసు నమోదు చేశారు. అనంతరం భీమడోలు పోలీస్ స్టేషన్‌లో సీఐ రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ కోడి వ్యర్థాలను మేతగా వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గడిచిన 15 రోజులుగా ఆరు కోడి వ్యర్థాల వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశామన్నారు. పర్యావరణానికి, ప్రజారోగ్యానికి హానికరంగా ఉన్న నిషేధిత కోడి వ్యర్థాలను ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. చట్టాలు కఠినంగా మారాయని దీనికి సంబంధించి రైతులను ముద్దాయిగా చేరుస్తూ కేసులు నమోదు చేస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ సీఎంకు వినతి



డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యే రోషన్‌కుమార్

చింతలపూడి, ఆగస్టు 21: డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ బుధవారం కలిశారు. చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రస్తుతం ఉన్న రోడ్ల దుస్థితి, డ్రైనేజి సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ నెల 24న నామవరం రోడ్డు శంకుస్థాపనకు ఆహ్వానించినట్లు తెలిపారు. ఇందుకు పవన్‌కల్యాణ్ సానుకూలంగా స్పందించి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఎటువంటిదైనా పరిష్కారానికి కృషిచేస్తానని ఆయన భరోసా ఇచ్చినట్లు తెలిపారు. రోడ్ల మరమ్మతుల విషయంలో అక్కడే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆయన వెంట టీడీపీ నాయకులు సూరానేని గోపి పాల్గొన్నారు.

చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై శ్రద్ధ చూపాలి



మంత్రి నిమ్మలతో మాట్లాడుతున్న రాంబాబు, శేషు

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 21 : వెలగపూడి సచివాలయంలోని మంత్రి చాంబర్ లో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ కరాటం రాంబాబు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కోసం అనవసర భూసేకరణ జరపకుండా చూడాలని, ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. రెండు వేల కోట్లు కేటాయించాలని రాంబాబు మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు దాసరి శ్యామ్ చంద్ర శేషు తెలిపారు.

మండల సమస్యలను పరిష్కరించండి



ఎమ్మెల్యే బాలరాజుకు వినతిపత్రం ఇస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

బుట్టాయగూడెం, ఆగస్టు 21 : సమస్యలను పరిష్కారించాలని కోరుతూ మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజును బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మారుమూల కొండరెడ్డి గ్రామాల్లో అంగనవాడీ కేంద్రాలు లేక కొండరెడ్లు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ప్రాచీన కళా వైభవాన్ని పునరుద్ధరిస్తాం



పూరాతన వస్తువులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు టూ టౌన్, ఆగస్టు 21: ప్రాచీన కళావైభవాన్ని చారిత్రక ఆదారలతో నిక్షిప్తం చేసి నేటి తరానికి అందించే గురుతర బాధ్యతను స్వీకరించామని ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. పురావస్తు ప్రదర్శన శాలను ఎమ్మెల్యే చంటి బుధవారం సందర్శించారు. ప్రదర్శనకు వచ్చిన శిలావైభవాన్ని, కళాత్మక శిల్పాలను తిలకించారు. చారిత్రక ఆదారాల వివరాలను తెలుసుకున్నారు. ఏడీ తిమ్మరాజు, సత్య, చోడే వెంకటరత్నం, బీకేఎస్ఆర్ అయ్యంగార్, శివప్రసాద్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థి పుట్టిన రోజు వేడుకలు

ఉంగుటూరు, ఆగస్టు 21 : తిమ్మయ్యపాలెం ఎంపీపీ పాఠశాలలో శుభతిథి భోజన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం టీడీపీ గ్రామ అధ్యక్షుడు తొంటా రాజేష్ కుమారుడు చేతన్ పుట్టిన రోజును పురస్కరించుకుని భోజనం, రిఫ్రెష్‌మెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సహపంక్తి భోజనం చేశారు. హెచ్ఎం మధుసూధన్, టీడీపీ నాయకుడు కడియాల రవిశంకర్, మాజీ ఎంపీపీ మారిశెట్టి లోకనాధ శివప్రసాద్, అల్లాడ వాసు, అల్లాడ గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్ అంబేడ్కర్ స్ఫూర్తికి విరుద్ధం

ద్వారకాతిరుమల ఆగస్టు 21 : భారత్ బంద్ నిర్వహించడం అంబేడ్కర్ స్ఫూర్తికి విరుద్ధమని ద్వారకాతిరుమల ఎమ్మార్పీఎస్ నాయకులు హితవు పలికారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల నాయకులు భారత్ బుధవారం బంద్ చేపట్టడంపై ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు కోర్టు తీర్పులు రాజ్యాంగానికి లోబడి ఉంటాయని గ్రహించాలని కోరారు. వర్గీకరణ వలన నష్టం ఏమీ లేదన్నారు. రిజర్వేషన్లు అందని మిగతా 57 కులాలు బాగు పడతాయన్నారు. రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని కోరాలని అప్పుడు ఐకమత్యం చూపిద్దామన్నారు. జునుపూడి సిద్దయ్య , యేషూరి కిషోర్, బాలకృష్ణ, కొత్తపల్లి గోపి, తాళ్ళూరి బాలాజీ , తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ రైతుల నిరసన

దెందులూరు, ఆగస్టు 21 సీలింగ్, అసైన్డ్ భూములను పేదలకు పంచడంతో పాటుగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలను అమలుచేసి అగ్రవర్ణాల, భూస్వాముల చేతుల్లో ఉన్న పేద దళితల భూములను దోస పాడు పేదలకు పంచాలని వ్యవ సాయ కార్మిక సంఘం నాయకుడు పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. దోసపాడు పరిధిలోని వివాదాస్పద భూముల వద్దకు కార్మిక సంఘం, దళిత సంఘం నాయకులు, గ్రామానికి చెందిన కొంత మంది తమ భూములు తాము స్వాధీనం చేసుకుంటామని చెరువుల వైపు బుధవారం వెళ్తుండగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు కొద్ది సేపు నిరసన తెలిపి తమ న్యాయమైన డిమండ్‌లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేస్తు దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

వైద్య శిబిరాలు నిర్వహించాలి

చింతలపూడి, ఆగస్టు 21: మండలంలో ప్రతిరోజూ వైద్య శిబిరాలు నిర్వహించాలని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణ సిబ్బందిని ఆదేశించారు. నగర పంచాయతీలోని బట్టువారిగూడెంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ, మున్సిపల్ అధికారులు కలిసి శానిటేషన్, పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. చింతలపూడి అర్బన్ హెల్త్ సెంటర్‌పరిధిలో బట్టువారిగూడెం, సమ్మెటవారిగూడెం, రాఘవాపురం, ఆరోగ్యకేంద్రం పరిధిలో నిర్వహించిన శిబిరాలను పరిశీలించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డుల పంపిణీ



కార్డులు అందజేస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

ఏలూరు రూరల్, ఆగస్టు 21: అర్హులైన కౌలు రైతులంతా గుర్తింపుకార్డులకు దరఖాస్తు చేసుకుని, వాటి ద్వారా సంక్షేమ పథకాల లబ్ధి పొందాలని వ్యవసాయశాఖ ఏడీఏ శైలజ అన్నారు. కోణంగిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రైతులకు సీసీఆర్‌సీ గుర్తింపు కార్డును పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం రుణాలు, సబ్సిడీ పథకాలు అందచేస్తుందని చెప్పారు. ఎంఏవో జీవనసంధ్య, 14వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి జి.సాంబశివరావు, కంచన రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

దిగుబడి పెరుగుదలకు యాజమాన్యమే కీలకం

పెదవేగి, ఆగస్టు 21 : పంటల దిగుబడికి యాజమాన్యమే కీలకమని ఏలూరు ఏరువాకయ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఫణికుమార్ అన్నారు. పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ళు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పెదకడిమిలో బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫణికుమార్ మాట్లాడుతూ పంటలపై తెగుళ్ళవంటి లక్షణాలు కన్పిస్తే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ రమణ, డాక్టర్ నాగేంద్రబాబు, పెదవేగి మండల వ్యవసాయాధికారిణి ఎం.ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

● నిడమర్రు : మెరుగైన యజమాన్య పద్ధతుల ద్వారా లాభసాటి వ్యవసాయం చేయవచ్చని ఏవో ఎస్.గీతాదేవి అన్నారు. నిడమర్రు మండల అడవికొలనులో బుధవారం పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహ న కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఎరువుల వినియోగం, క్రిమి సంహారక మందుల వాడకంపై అవగాహన కల్పించారు. అనంతరం పొలంలో దుబ్బుల పరిస్థితిని వృద్ధిని పరిశీలించారు. కిసాన్ సెల్ అధ్యక్షుడు పి.శివాజి పాల్గొన్నారు.



బుట్టాయగూడెంలో ఆందోళన చేస్తున్న నేతలు



జంగారెడ్డిగూడెం ఆర్టీసీ బస్టాండు వద్ద మాట్లాడుతున్న ఆనంద శేఖర్



కుక్కునూరులో ఆందోళన చేస్తున్న మాలమహానాడు ఐక్యవేదిక నాయకులు



జీలుగుమిల్లిలో బంద్‌లో పాల్గొన్న దళిత నాయకులు



భీమడోలు జంక్షన్‌లో రాస్తారోకో చేస్తున్న దళిత సంఘ నేతలు

భారత్ బంద్ ప్రశాంతం

ఎస్సీ వర్గీకరణకు నిరసనగా ర్యాలీలు



చింతలపూడిలో ధర్నా చేస్తున్న నాయకులు



పోలవరంలో ధర్నా చేస్తున్న దళిత నాయకులు

ఏలూరు టూ టౌన్/పోలవరం/బుట్టాయగూడెం/ఉంగుటూరు/పెదపాడు/చింతలపూడి/లింగపాలెం/కుక్కునూరు/భీమడోలు/జంగారెడ్డిగూడెం, ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలంటూ మాల సామాజిక సంఘాలు బుధవారం నియోజకవర్గంలో చేపట్టిన భారత్‌బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయాన్నే దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆర్టీసీ డిపోలకు చేరుకుని బస్సులను నిలిపివేశారు. అప్పటికే వెళ్లిపోయిన కొన్ని బస్సులు గమ్యస్థానానికి చేరుకుని అక్కడే ఆగిపోయాయి. ప్రయివేటు విద్యా సంస్థలు, అక్కడక్కడ కొన్ని విద్యా సంస్థలను మూయించివేయించారు. వ్యాపారసంస్థలు, దుకాణాలు కూడా మూసివేశారు. ఆర్టీసీ డిపోల వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మధ్యాహ్నం వరకు బంద్ పూర్తిగా నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి అక్కడక్కడ షాపులు తెరుచుకోవడం, బస్సులు నడవటం జరిగింది. పోలవరంలో మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సమితి దళిత సంఘాల నాయకులు బైకు ర్యాలీ, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఎస్.మోహన్ మాట్లాడుతూ తమ నాయకుడు, మాజీ ఎంపీ హర్షకుమార్ నాయకత్వంలో వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి ప్రతిఒక్కరూ ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. బుట్టాయగూడెం నెహ్రూ బొమ్మ సెంటరులో మాలలు ఆందోళన చేశారు. కె.దుర్గారావు, డి.శిఖామణి, ఎ.నానాజీ రావు, జి.మధు బాబు, కె.మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు. ఉంగుటూరు మండలం నారాయణపురం సర్పంచ్ భర్త దిడ్ల శ్రీను ఆధ్వర్యంలో ఆందోళనకారులు చేబ్రోలు, నారాయణపురంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులను మూయించి వేశారు. చింతలపూడిలో వాహనాలు నిలిపివేసి రాస్తారోకో, మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కుక్కునూరులో ఎస్సీ వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గోపాలరావు, వసంతకుమార్, రమణయ్య, వెంకటేశ్వర్లు, కె.బాబురావు, ఎం.వెంకటరమణ, పోతురాజు, వెంకట ముత్యం, నాగరాజు, ప్రవీణ్, ఎం.చిన్న తదితరులు పాల్గొన్నారు. జీలుగుమిల్లి జగ దాంబ సెంటర్‌లో వర్గీకరణ మాకొద్దు దళితుల ఐక్యతే ముద్దు అంటూ దళితులు నినాదాలు చేశారు. టి.సతీ ష్, ఎస్.రాఘవు లు, బి.రామకృష్ణ, బి.రామారావు, తదిత రులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెంలో విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనందశేఖర్, మాల మహానాడు నాయకుడు తొర్లపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని, వర్గీకరణ ప్రకట నను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకు లు అంబేడ్కర్, వి.రాజు, ఇన్వెర్టర్ నాగు, డి.గాంధీ,జి. రామారావు, పంగిడిగూడెం సర్పంచ్ వెంకటేశ్వరరావు, రమేష్, సుందరరావు తదితరులు పాల్గొన్నారు. బంద్‌ను పురస్కరించుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాధనాన్ని దోచుకున్నారు : ఎమ్మెల్యే చింతమనేని



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదపాడు, ఆగస్టు 21 : ఐదేళ్ల వైసీపీ పాలనలో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నారని, అటువంటి వాళ్లపై కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. వసంతవాడ, గోగుంట, రాజుపేట గ్రామాల్లో మీ కోసం- మీ చింతమనేని కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని గ్రామ సభల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. వసంతవాడలో సీసీ డ్రెయినేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

పశు పాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన కృషి

పాడి రైతులు ఆర్థికంగా నిలబడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పశువైద్యాధికారిణి వాణిసంధ్యతో కలిసి పెదపాడు, రాజుపేట గ్రామాల్లో ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. వైద్యాధికారిణి సంధ్య మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి సెప్టెంబరు 18 వరకు టీకాల కార్యక్రమం జరుగుతుందని, పాడి రైతులు వినియోగించుకోవాలన్నారు. కుటుంబ శాస్త్రి, గుత్తా అనిల్, లావేటి శ్రీనివాసరావు, గుండపనేని కళ్యాణ్, పొలుపర్తి కన్నారావు, పశు వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తరహాలో రుణ మాఫీ చేయాలి

ద్వారకాతిరుమల ఆగస్టు 21 : రాష్ట్రంలో రైతులకు తెలంగాణ తరహాలో రైతు రుణ మాఫీ చేయాలని ఏపీ రైతు సంఘం ఉపాధ్యక్షుడు మారాపు సూర్యనారాయణ కోరారు. ద్వారకాతిరుమలలో బుధవారం జరిగిన రైతు సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకి పెట్టుబడులు లేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సుఖీభవ పెట్టుబడి సాయం అందించి రైతులను ఆదుకోవాలన్నారు. వచ్చే నెల ఒకటిన జరగనున్న రెవెన్యూ సదస్సులలో రైతు ల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పామాయిల్‌కు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

పెదవాగు వరద బాధితులను ఆదుకోవాలి

వేలేరుపాడు, ఆగస్టు 21: పెదవాగు విధ్వంసం వలన భారీ నష్టం కలిగి నెల రోజులు గడుస్తున్నప్పటికి బాధితులకు ఆ నాలుగు రోజులు మాత్రం తిండిపెట్టి కాలం గడిపారని ఆ తరువాత వారిని పట్టించుకోవడం లేదని సీపీఐ ఎంఎల్ ప్రజాపందా జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి ఎస్కే గౌస్ మండిపడ్డారు. ఇళ్ళు కొట్టుకుపోయాయని, పొలాల్లో ఇసుక మేటలు వేశాయని నష్టపరిహారం చెల్లిస్తా మన్న అధికారులు, మంత్రులు ఆ ఊసేత్తడంలేదని వాపోయారు. ఇసుక మేట ల తొలగింపునకు ఎకరానికి రూ.50 వేలు, పూరిళ్ళకు రూ.50 వేలు, పక్కా ఇళ్ళకు రూ.లక్ష చొప్పుననష్టపరిహారం చెల్లించాలని, వరదలకు మోటార్లు కొట్టుకుపోయి నందున తక్షణమే మరలా మోటార్లు బిగించి తాగునీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 2022 గోదావరి వరదలను పరిగణాలోకి తీసుకుని మండలా న్ని యూనిట్‌గా పరిగణించి పోలవరం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాల న్నారు. నాయకులు సీహెచ్.రామారావు, జి.ముత్యాలరావు, వీరాస్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన

జంగారెడ్డిగూడెం,ఆగస్టు 21 : ఉభయగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హత కలిగిన ప్రభుత్వ/ప్రైవేటు టీచర్లు ఆగస్టు 22 నుంచి ఫారం-19 నింపి తమ ఓటును నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ కె.స్లీవజోజి, ఎంపీడీఓ కేవీ ప్రసాద్ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్ఎంలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైస్కూల్ స్థాయి స్కూల్ అసిస్టెంట్‌లకు మాత్రమే ఓటు నమోదుకు అర్హత ఉంటుందని తెలిపారు. సెప్టెంబరు మూడు వరకు మాత్రమే ఓటరు నమోదుకు సమయం ఉందని ఎంపీడీఓ కేవీ ప్రసాద్ తెలిపారు. ఎంఈవోలు పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ఏలూరు క్రైం, ఆగస్టు 21 : ఏలూరు ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ఉన్న రెడ్ క్రాస్ తలసేమియా కేంద్రంలో 13 మంది తలసేమియా చిన్నారులకు రక్త మార్పిడి చేసినట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో సరిపడ రక్త నిల్వలు ఉన్నాయన్నారు. బుధవారం వచ్చిన చిన్నారులకు వారి సహాయకులకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పి.పార్థసారధి, ఉషారాణి దంపతులు భోజనం ఏర్పాటు చేశారని పండ్లు, ప్రొటీన్ పౌడర్లను ఏలూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎన్‌జీవీబీ స్వామి అందజేశారని తెలిపారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె వర ప్రసాదరావు, ఆర్ఎస్ఆర్ బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ

లింగపాలెం, ఆగస్టు 21: కలరాయునిగూడెంకి చెందిన యలమంచలి విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమార్తె సుష్మ, కుమారుడు రాహల్ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఎన్.సీతారామ్‌తిలక్, ఎస్.శ్రీధర్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించిన ఎస్పీ, జేసీ

ఏలూరు క్రైం, ఆగస్టు 21 : జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి బుధవారం సాయంత్రం ఏలూరులో ఉన్న రవితేజ చిల్డ్రన్ హోమ్‌ను ఆకస్మాత్తుగా సందర్శించారు. ఆ హోమ్‌లోని పిల్లలతో స్నేహితుల్లా కలిసిపోయారు. పిల్లల బాగోగులు అడుగుతూ ఎవరు ఏమి చదవాలనుకుంటున్నారో, ఏ ఉద్యోగం చేయాలని, ఎలా రాణించాలని ఆశపడుతున్నారో చిరునవ్వుతో వారిని అడుగుతూ.. ఆత్మవిశ్వాసాన్ని కల్పించారు. ఏదైనా సమస్య ఉన్నా తమకు తెలియజేయాలన్నారు. చక్కగా చదువుకోవాలంటూ వారికి సూచించారు. ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌లు స్వయంగా తమ వద్దకే వచ్చి తమతో స్నేహితుల్లా గడపడంతో ఆ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మళ్ళీ తమ వద్దకు రావాలంటూ అధికారులను తమ కోరికగా వెల్లడించారు. అందుకు ఆ ఇద్దరు ఉన్నతాధికారులు సరే అంటూ సమ్మతించారు.

మద్ది ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అధికారులు



లక్ష్మి దంపతులను సత్కరిస్తున్న ఈఓ కొండలరావు

జంగారెడ్డిగూడెం,ఆగస్టు 21 : గురవాయిగూడెం మద్దిఆంజనేయ స్వామిని బుధవారం పలువురు అధికారులు దర్శించుకున్నారు. రాష్ట్ర పోలీస్ కమ్యూనికేషన్ డీఐజీ ఎస్ఎస్‌జే లక్ష్మి ఆమె కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె.అద్దయ్య ఆయన కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఇరువురిని వేర్వేరుగా ఆలయ ఈవో ఎ.కొండలరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్ర పటాలను, ప్రసాదాలను అందజేశారు.

రాట్నాలమ్మవారి హుండీ ఆదాయం రూ.15.39 లక్షలు

పెదవేగి, ఆగస్టు 21 : రాట్నా లకుంట శ్రీరాట్నాలమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమ ర్పించిన ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 84 రోజులకు గాను రూ.15,39,328లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సతీష్ కుమార్ తెలిపారు.

వినాయక ఉత్సవాలకు శ్రీకారం

ఏలూరు కార్పొరేషన్, ఆగస్టు 21 : స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద సెప్టెంబర్ ఏడో తేదీ నుంచి వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు శ్రీ జరాపహరేశ్వర స్వామి కూరగాయల వర్తక సంఘం శ్రీకారం చుట్టింది. ఈ మేరకు బుధవారం మార్కెట్ వద్ద ఎస్ఎస్ మార్కెట్ సభ్యులు పందిరి రాటా వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కెమిస్ట్రీ అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

బుట్టాయగూడెం, ఆగస్టు 21 : బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ అధ్యాపక పోస్టుకు గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేయడానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సంజీవని కుసుమ తెలిపారు. పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి నవారు అర్హులన్నారు. 23లోగా దరఖాస్తు చేసుకోవాలని 24న ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకాలకు..

ఏలూరు అర్బన్, ఆగస్టు 21 :కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు, కెమిస్ట్రీ, సివిల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎకనామిక్స్ సబ్జెక్టుల బోధనకు గౌరవ వేతనం చెల్లింపు ప్రాతిపదికన అతిథి అధ్యాపకుల నియామకాలకు అర్హత లు గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్న ట్టు ప్రిన్సిపాల్ విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్రువీకరణ పత్రాలను జతచేసి దరఖాస్తు లను ఇంటర్వ్యూ 24న ఉదయం 10.30 గంటల నుంచి కళాశాలలో నిర్వహిస్తామన్నారు.

మహిళల రక్షణకు పటిష్ట చట్టం చేయాలి

కలెక్టరేట్ వద్ద మహిళా ప్రజాసంఘాలు ఐక్యవేదిక, సీఐటీయూ ధర్నాలు



దెందులూరులో ర్యాలీ చేస్తున్న జనసేన నాయకులు

ఏలూరు రూరల్, ఆగస్టు 21: కోల్‌కత్తాలో పీజీ వైద్య విద్యార్థిని పై జరిగిన అత్యాచారానికి నిరసనగా బుధవారం మహిళా ప్రజా సంఘాల ఐక్యవేదిక, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. తొలుత మహిళా ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక ప్రభుతాస్పత్రి నుంచి కళ్ళకు నల్లరిబ్బన్‌లు కట్టుకుని ర్యాలీగా బయల్దేరి కలెక్టరేట్ వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, ఐద్వా జిల్లా కార్యదర్శి శ్యామలారాణి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బి.శ్యామల, కుప్పాలమంగ, పార్వతి, హైమావతి, ఎస్.లక్ష్మికుమారి, జనసేన కార్యదర్శి కె.సాయితేజశ్వి, ప్రభ, శిరీష, నిఖిత,కావ్య తదితరులు పాల్గొన్నారు.

● సీఐటీయూ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. మహిళా ఉద్యోగులు, కార్మికులకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.విజయలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆర్.లింగరాజు, డీఎన్‌వీడీ ప్రసాద్, డి.సోమయ్య, సీపీఆర్ దొర, హైమావతి, రజిని, లోకేశ్వరి, అరుణకుమారి, జాన్‌బాబు, సుకన్య, మహిళలు పాల్గొన్నారు.

● స్థానిక శ్రీపాద, శ్రీవల్లభ కూచిపూడి నాట్య నిలయం తమవంతుగా దొండపాడు నుంచి ఫైర్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. డాన్స్ టీచర్ మేదరమెట్ల శిరీష, స్నేహ, గాయత్రి, హిమజ, ఏ.గాయత్రి, రుత్విక, శ్రీఅక్షర, జ్యోతి పాల్గొన్నారు.

● పోలవరం : స్థానిక ఏటిగట్టు సెంటర్‌లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో కూటమి నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. టీడీపీ, బీజేపీ నాయకులు కె.దొరబాబు, కె.నాగరాజు, డి.నాగేశ్వరరావు, ఎన్.రాంబాబు, బి.కృష్ణ, ఎం.కొండ, జి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

● దెందులూరు : గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జనసేన నాయకులు ఆదిశేషు శ్రీలక్ష్మి, పి.సీతారాం, పి.నాని, పి.వెంకటరత్నం నాయుడు, కె.హనుమంతు, తదితరులు పాల్గొన్నారు

● బుట్టాయగూడెం : గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘాల ఆధ్వర్యంలో మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటరులో జరిగిన సభలో పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వి.భారతి, డివిజన్ అధ్యక్షురాలు కె.లక్ష్మీ, పీవైఎల్ నాయకుడు టి.బాబురావు మాట్లాడుతూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.రాఘవ, వి.సుబ్బన్న, కేవీ రమణ, ఎస్.రామ్మోహన్, పి.నాగేశ్వరావు, ఆదివాసీ మహిళలు పాల్గొన్నారు.

బదిలీల్లో సిఫార్సు

(ఐదో పేజీ తరువాయి)

కొందరు రెచ్చిపోయి వ్యవహరించేవారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎండోమెంట్స్‌లోనూ బదిలీలు పెద్ద ఎత్తున జరిగే అవకాశం స్పష్టంగా ఉంది. అసలు ఎండోమెంట్‌లో బదిలీలంటేనే అందరికీ పండగే. ఆది నుంచి ఇప్పటివరకు వీరి బదిలీల్లో అత్యధిక జోక్యం ఉంటుంది. పొలిటికల్ సిఫార్సులు అధికారులకు తలనొప్పిగానే ఉంటాయి. ఈసారి అదే జరగ బోతుంది. వివిధ దేవస్థానాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా ఉంటున్న అత్యధికుల్లో కొందరికి ఇప్పటికే ఐదేళ్ల కాలపరిమితి దాటింది. వీరిని విధిగా బదిలీ చేయాల్సి ఉండడంతో గ్రేడ్‌ల ప్రకారం ఆయా దేవాలయాల్లో నియమించాల్సి ఉంది. వీటి కోసమే కొందరు సిఫార్సులవైపు మొగ్గు చూపుతున్నారు.

గడువు ముగిసినా.. టోల్ బాదుడు

(ఐదో పేజీ తరువాయి)

ఉన్నాయి. దేశంలో పారిశ్రామిక వాడల్లో ఎక్కడా టోల్ ఫీజు వసూలు చేయడం లేదు. ఒక్క ఏలూరులోని సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోనే ముక్కుపిండి టోల్ ఫీజులు వసూలు చేయడం గమనార్హం. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోకి వెళ్లాలంటే గతంలో ఐదు మార్గాల నుంచి వెళ్లేవారు. ప్రస్తుతం నాలుగు మార్గాలను మూసివేయగా ప్రస్తుతం ఒక్కరోడ్డు ద్వారానే రాకపోకలు సాగుతున్నాయి. ఇటీవల పారిశ్రామిక ప్రగతిపై జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పారిశ్రామికవేత్తలు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2014లో సొసైటీ గడువు ముగిసింది. అసలు ఆఖరిసారిగా జరిగిన ఎన్నిక, ప్రస్తుతం సొసైటీ ఉందా? లేదా? ఉంటే సభ్యులు ఎవరు? టోల్ గేట్ ఎప్పుడు ఏర్పాటు చేశారు? దీనికి హెడ్ ఆఫీస్ అనుమతి ఉందా, ఉంటే దానికి సంబంధించిన జీవో కాపీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టోల్‌గేట్ నిర్వహణ ఏ విధంగా నిర్వహించాలి, టోల్‌గేట్‌పై వచ్చిన ఆదాయాన్ని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు. టోల్‌గేట్ ఏర్పాటు ఐఏఎల్ఏ పారిశ్రామిక వేత్తల అభిప్రాయం తీసుకున్నారా? అంగీకార పత్రం ఇవ్వాలని అప్పట్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఎన్ని ప్లాట్లు మంజూరు చేశారు? ఇప్పటివరకు ఎన్ని ఏర్పాటు అయ్యాయి? ప్రస్తుతం రన్నింగ్‌లో ఉన్న పరిశ్రమలు, ఏపీఐఐసీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను లేఅవుట్ చేసిన సంవత్సరం, జనరల్ బాడీ సమావేశం చివరిసారి ఎప్పుడు జరిగింది? సంబంధిత సమాచారం తమకు అందివ్వాలంటూ ప్రశ్నలు లేవనెత్తారు. ఇదే విషయంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్‌ను, పరిశ్రమల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్టు తెలిపారు. అంతేకాకుండా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో టోల్‌ఫీజు వసూళ్లు కాకుండా ఎస్టేట్‌లో కమర్షియల్‌గా కొన్ని షాపులకు కేటాయించారని, వీటిపై కూడా పూర్తి విచారణ చేయాలంటూ ఎస్టేట్‌లోని పరిశ్రమల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

సంక్షిప్త సమాచారం..

- **జీలుగుమిల్లి:** విద్యుత్తు వినియోగదారుల సమస్యలు పరిష్కరిం చేందుకు స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు సమావేశం జరుగుతుందని ఆ శాఖ ఏఈ నాగేషు తెలిపారు. సమావేశానికి రైతులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2024-25 సంవత్సరానికి గాను చేపట్టే పనులకు సంబంధించి జీలుగుమిల్లి మండలంలో 12 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో జాన్‌వెస్లీ చెప్పారు.
- **జంగారెడ్డిగూడెం :** స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మికసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షురాలు వై.నీత అధ్యక్షతన జరిగింది. శుక్రవారం జరిగే గ్రామ సభల్లో పనులను గుర్తించి వాటిని చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.జీవరత్నం డిమాండ్ చేశారు.
- **ఏలూరు కార్పొరేషన్ :** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో అగ్రహారంలోని రామకోటి ప్రాంగణంలో యాదవ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదీల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్టు ఇస్కాన్ సంఘ సభ్యులు తెలిపారు.
- మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, దాడులు నియంత్రణకు పార్లమెంటులో పటిష్ట చట్టం తీసుకురావాలని సీపీఐ నాయకులు బండి వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
- **బుట్టాయగూడెం :** ఏలూరు ఏపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ శుక్రవారం సీతప్పగూడెం పంచాయతీ పరిధిలోని మంచులవారిగూడెంలో నిర్మించిన బీఎస్ఎన్ఎల్ టవర్‌ను ప్రారంభిస్తారని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ తెలిపారు.
- **ఏలూరు క్రైం :** ఏలూరు వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి.సత్యనారాయణ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సత్యనారాయణ ప్రస్తుతం సీఐడీ విభాగంలో పనిచేస్తున్న ఆయనను ఏలూరు వన్‌టౌన్ సీఐగా నియమించారు. అనంతరం ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్, ఎస్పీ కేపీఎస్ కిషోర్, ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.
- **కుక్కునూరు :** కుక్కునూరు సీఐగా రమేష్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పని చేసిన వి.శ్రీనివాసరావును ఏలూరు వీఆర్‌కి బదిలీ చేశారు.
- **ఉంగుటూరు :** మండలంలోని శివారు గ్రామమైన సీతారాంపురంలో బుధవారం తాగునీటి సమస్య తలెత్తింది. దీంతో సర్పంచ్, స్థానిక నాయకులు ఎమ్మెల్యే ధర్మరాజు దృష్టికి తీసుకువెళ్ళగా లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్‌ను పంపించి సమస్యను తాత్కాలికంగా తీర్చారు.
- **భీమడోలు :** మానవత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమడోలులోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలోని రోగులకు, పిల్లలకు, బాధితులకు పండ్లు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. జిల్లా సమన్వయ కర్త గంగాధరరావు, సాంబశివరావు, సత్యనారాయణ, సీతారామాంజనేయులు, పాండురంగారావు, భీమడోలు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.
- **దెందులూరు :** ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటింటా సర్వేను రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్నారని తహసీల్దార్ బి.సుమతి తెలిపారు. దెందులూరులో రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేను తహసీల్దార్ బుధవారం పరిశీలించారు. రెవెన్యూ ఇనస్పెక్టర్, అధికారులు పాల్గొన్నారు.
- **పెదపాడు :** చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు కోళ్లవ్యర్థాలను తరలిస్తుండగా పెదపాడు వద్ద తనిఖీలు నిర్వహించి బొలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లుగా పెదపాడు ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. వాహనాన్ని, కోళ్లవ్యర్థాలను స్వాధీనం చేసుకుని, చెరువు, వాహన యజమానులు, డ్రైవర్‌పై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంద్ ప్రశాంతం

మూతపడిన దుకాణాలు, విద్యా సంస్థలు ● వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలమహానాడు రాస్తారోకో.. నినాదాలు



చాట్రాయిలో మాలమహానాడు ప్రదర్శన



కైకలూరులో బంద్ నిర్వహిస్తున్న దళిత నాయకులు



ముదినేపల్లిలో మాలమహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో



మండవల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

చాట్రాయి, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు చేపట్టిన బంద్ ప్రశాంతంగా జరిగింది. చాట్రాయి, చనుబండ, పోలవరం, జనార్దనవరం గ్రామాల్లో మాల మహానాడు శ్రేణులు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా, వ్యాపార సంస్థలు, హోటళ్ళు మూయించారు. చాట్రాయి సెంటర్‌లో బస్సులు నిలిపివేసి ఆందోళన నిర్వహించగా, చనుబండలో రాస్తా రోకో జరిపారు. వర్గీకరణ వద్దు- ఐక్యతే ముద్దు, సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలి అంటూ మాల మహానాడు శ్రేణులు నినాదాలు చేశాయి. మాల మహానాడు నాయకులు బుర్రి రమేష్, నక్కా రాము, దారా రాజు, గంధం రాజేష్, మేడా రాము, బుర్రి శ్రీకర్, గుడిమళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునఃసమీక్షించాలని మాలమహానాడు నాయకులు గూడపాటి అజయ్‌కుమార్, థామస్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం చేపట్టిన భారత్ బంద్ మండలంలో పాక్షికంగా జరిగింది. ఈ సందర్భంగా చెక్కపల్లి, గోపవరం తదితర గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలను, బ్యాంకులను నాయకులు బంద్ చేయించారు.

కైకలూరు: కైకలూరులో మాలల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేయగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలు బంద్ నిర్వాహకులు మూయించివేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. దళిత నాయకులు వీరాబత్తిన సుధా, పళ్లెం ఏడకొండలు, వాసపల్లి రమేష్, జి. విజయకుమార్, గాలి ప్రసాద్, పళ్లెం ఏసుపాదం, గొల్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



కలిదిండి అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ సెల్ నాయకుల నిరసన



చెక్కపల్లిలో పాఠశాల మూయిస్తున్న మాలమహానాడు నాయకులు

ముదినేపల్లి: మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సేవా నాగ జగన్ బాబూ రావు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ యూత్, మాలమహానాడు కార్యకర్తలు ముదినేపల్లిలోని విద్యా, వ్యాపార సంస్థలు, బ్యాంకులు మూయించి వేశారు. వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమానికి తమకు అన్ని వర్గాల వారు మద్దతు ఇవ్వాలని బాబూరావు కోరారు. బంద్‌లో భాగంగా ముదినేపల్లిలో జాతీయ రహదారిపై మాలమహానాడు కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరారు. మాల మహానాడు నాయకులు పలుకుర్తి నాని, మేడపాటి తంబి, దరిసే విజయ కుమార్, కారే ప్రశాంత్, కారే సుమంత్, గుమ్మడి నాగబాబు పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి ప్రధాన వీధుల్లో ఎస్సీ నాయకులు మోటార్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించి షాపులు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్ని మూయించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు చాబత్తిన విజయ్, ఎల్‌ఎస్ భాస్కరరావు, పాగోలు అభిశా, మెండా సురేష్, మాలమహాసేన జాతీయ ప్రధాన కార్యదర్శి పళ్లెం ఏడుకొండలు, జైభీమ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఒట్టిప్రోలు సుధీర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు వెలగపల్లి బేబీ సరోజిని, సీహెచ్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

కలిదిండి: కలిదిండిలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎస్సీ సెల్ నాయకులు పాఠశాలలు, బ్యాంక్‌లు, దుకాణాలను మూసివేయించారు. అనంతరం కలిదిండి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నాయకులు కురేళ్ల ఏడుకొండలు, ఈదా పద్మారావు, బళ్ల రాజు, జోసెఫ్, సుధాకర్, పండు జాన్ రాజ్, యాళ్ల సుబ్బారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ క్వార్టర్స్‌లో చోరీ

మరోసారి బయటపడిన సెక్యూరిటీ వైఫల్యం

రూ.1.9 లక్షల నగదు, బంగారం అపహరణ



దొంగతనం జరిగిన దృశ్యం

నూజివీడు టౌన్, ఆగస్టు 21: నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సెక్యూరిటీ వైఫల్యం మరోసారి బయటపడింది. ఈసారి ట్రిపుల్ ఐటీ సిబ్బందే బాధితులుగా మారారు. మంగళవారం రాత్రి నూజివీడు అధ్యాపక సిబ్బంది నివాసం ఉండే ఓ-1 క్వార్టర్స్‌లోని 203, 401 క్వార్టర్స్‌లో దుండగులు తలుపులు పగులగొట్టి బంగారం, నగదును అపహరించారు. సీఎస్ఈ విభాగంలో పనిచేస్తున్న పద్మాభాయ్ అనారోగ్య కారణాలతో నూజివీడు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఈసీఎస్ విభాగంలోని ప్రియాంక కుటుంబ సభ్యులు ఫంక్షన్ నిమిత్తం శ్రీకాకుళం వెళ్లారు. వీరిరువురు ఇంట్లో లేరని గుర్తించిన దుండగులు తలుపులు బద్దలు కొట్టి పద్మాభాయ్ ఇంట్లో రూ.1.9 లక్షల నగదు, 16 గ్రాముల బంగారం, వెండి సామగ్రి అపహరించినట్టు గుర్తించారు. అయితే ప్రియాంక క్వార్టర్‌లో చోరీ అయిన సొత్తు ఎంత అనేది ఎవరూ అందుబాటులో లేకపోవడంతో తెలియలేదు. ఏలూరు నుంచి వచ్చిన క్లూస్ టీం ఆధారాలను సేకరించగా నూజివీడు పట్టణ ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మద్యం సరఫరా కావడం, అనధికారికంగా ఆర్కే వ్యాలీకి చెందిన విద్యార్థి రెండ్రోజుల పాటు ట్రిపుల్ ఐటీలోనే మకాం వేయడం వంటి సెక్యూరిటీ వైఫల్యాలు మరువక ముందే ఏకంగా సిబ్బంది క్వార్టర్స్‌లోనే దొంగతనాలు జరగడం నూజివీడు ట్రిపుల్ ఐటీలోని సెక్యూరిటీ వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.



రహదారిపై పశువులతో అప్రమత్తంగా ఉండాలి

కైకలూరు, ఆగస్టు 21: రహదారి ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. బుధవారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో మానవత సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డులను ఆయన ఆవిష్కరించారు. కైకలూరుకు చెందిన గుర్రం సాగర్ రూ.30 వేలు ఆర్థిక సహాయంతో మానవత ద్వారా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయిస్తున్నారు. కైకలూరు- ఏలూరు రహదారిలో పశువులు అధికంగా రహదారులపై సంచరించడంతో అనేకమంది వాహనదారులు రాత్రి సమయాల్లో కనిపించక వాటిని ఢీకొట్టి ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. దీంతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మానవత ఈ బోర్డులను ఏర్పాటుచేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. మానవత సభ్యులు గుర్రం శ్యాంకుమార్, పేరిచర్ల ప్రసాదరాజు, గంగుల ఏసురాజు, రూరల్ సీఐ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి సుబ్రహ్మణ్యేశ్వరుడి పవిత్రోత్సవాలు

ముదినేపల్లి, ఆగస్టు 21 : ముదినేపల్లి మండలం సింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి పవిత్రోత్సవాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. 24 ఉదయం సుప్రభాత సేవ అనంతరం గోపూజ, అర్చనలు, వేద పారాయణ, సాయంత్రం హోమాలు, 25న గవ్యాంత పూజలు, మండపారాధన, స్వామి వార్లకు పట్టు పవిత్రాల సమర్పణ, హోమాలు, 26న గోపూజలు, మహా పూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, కల్యాణం జరుగుతుందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.సంధ్య తెలిపారు. ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

శివారు గ్రామాలకు నీరందించాలి

కైకలూరు ఆగస్టు 21: శివారు గ్రామాలకు తాగు, సాగు నీరు పూర్తిస్థాయిలో అందించాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ బుధవారం ఇరిగేషన్ ఎస్ఈతో ఫోన్లో మాట్లాడారు. ఈ మేరకు కృష్ణా డివిజన్ ఇరిగేషన్ ఎస్ఈ గంగయ్య బుధవారం వింజరం లాకుల వద్ద పోల్‌రాజ్ కెనాల్‌ను రైతులు, టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు పెన్మెత్స త్రినాథరాజు శివారు గ్రామాలకు తాగు, సాగునీరు అందడం లేదని, రైతులు పడుతున్న ఇబ్బందులను ఎస్ఈ దృష్టికి తీసుకువెళ్లారు. ఇరిగేషన్ ఈఈ బాబు, కూటమి నాయకులు వీరమల్లు నరసింహారావు, పోకల జోగిరాజు, కాంట్రాక్టర్ కృష్ణంరాజు, పేరిచర్ల ప్రసాదరాజు, పూల రామచంద్రరావు, దావు నాగరాజు, కొల్లి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీకి ర్యాక్ వితరణ

ముదినేపల్లి, ఆగస్టు 21 : మండలంలోని అల్లూరు అంగన్‌వాడీ కేంద్రానికి ఆ గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు, ప్రి స్కూల్ కిట్స్ పుస్తకాలు పెట్టుకునేందుకు ఐరన్ ర్యాక్‌ను బుధవారం బహూకరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసూన, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో పడకేసిన పారిశుధ్యం

ఆగిరిపల్లి, ఆగస్టు 21: ఆగిరిపల్లి పంచాయతీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మండలాన్ని అంటురోగాలు చుట్టుముడుతున్నాయి. పారిశుధ్యం అటకెక్కిన కారణంగా ప్రజలు అనారోగ్యం పాలై డాక్టర్ల చుట్టూ తిరుగుతున్నారు. కొంతకాలంగా ఆగిరిపల్లి మండలం చుట్టుపక్కల గ్రామాలలో జ్వరం, తర్వాత కీళ్ళ నొప్పులు వచ్చి తగ్గక రెండు నెలలుగా ఇబ్బంది పడుతున్న ప్రజలు అనేకమంది ఉన్నారు. ఇలా వైరల్ ఫీవర్లు చుట్టుముడుతున్న వేళ ఆగిరిపల్లి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించటంతో సిబ్బంది సరిగా పనిచేయక వీధులలో చెత్త రెండు రోజులకు ఒకసారి శుభ్రం చేస్తూ అంటురోగాలు ప్రబలటానికి పరోక్ష కారకులు అవుతున్నారు. ఇప్పుడైనా అధికారులు మేల్కొని పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చెక్కపల్లి, గుడిపాడులో డెంగీ కేసులు



చెక్కపల్లిలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ అవినాష్

ముసునూరు, ఆగస్టు 21: మండలంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామాల్లో పారుశుధ్యం పడకవేయం, వాతావరణ పరిస్థితుల కారణంగా టైఫాయిడ్, మలేరియా, డెంగీ జర్వాలు ప్రబలడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా చెక్కపల్లిలో ఎం.మారెమ్మ అనే మహిళకు, గుడిపాడు ఎస్సీ కాలనీకి చెందిన బట్టు భిక్షమయ్య అనే యువకుడికి డెంగీ నిర్ధారణ అయింది. దీంతో బుధవారం ఈ రెండు గ్రామాల్లో రమణక్కపేట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అవినాష్, డాక్టర్ కరిముల్లా ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి, బాధితుల ఇంటి చుట్టూ ఉన్న 50 కుటుంబాల వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్‌లు తల్లిబోయిన రాధిక సత్యనారాయణ, రాజబోయిన శ్రీదేవి శ్రీనివాసరావులు, కార్యదర్శులు ప్రసాద్, పర్యవేక్షణలో గ్రామాల్లో మురుగు నీటి నిల్వలు, చెత్తాచెదారాన్ని తొలగించి, బ్లీచింగ్ చల్లారు. దోమల మందును పిచికారి చేయించారు. నూజివీడు సబ్ యూనిట్ ఆఫీసర్ యలమంద ఈ పనులను పరిశీలించారు. వాతావరణ పరిస్థితులు వల్ల సీజనల్ జ్వరాల వ్యాప్తి చెందుతున్నాయని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమ తెరలు వాడాలని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని వైద్యులు ప్రజలకు వివరించారు. అయితే డెంగీ సోకిన ఇద్దరూ ఆరోగ్యంగానే ఉన్నారని, వారికి చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. గురువారం మారెమ్మను డిశ్చార్జ్ చేయనున్నట్లు డాక్టర్ కరీముల్లా తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో మూడు రోజులపాటు వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. తలనొప్పి, జ్వరం, ఒళ్లు నొప్పులు తదితర ఆరోగ్య సమస్యలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కైకలూరు ఆగస్టు 21: కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు అర్హత కల్గిన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్. శాంతిజ్యోతి కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ సివిల్ ఇంజనీరింగ్ టెక్నాలజీలో ఒక పోస్టు ఖాళీగా ఉందని బీటెక్ సివిల్ ఇంజనీరింగ్‌లో కనీసం 50 శాతం మార్కులు పొందిన వారు ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని 24వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహిస్తామని, మరిన్ని వివరాల కోసం ఫోను నంబరు 94949 11486 లో సంప్రదించాలన్నారు.

కలిదిండి: కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ జి.త్రినాథ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎకానమిక్స్ -1, కెమిస్ట్రీ-1 సబ్జెక్టులను బోధించటానికి అభ్యర్థులు ఎంఏ ఎకనామిక్స్, ఎంఎస్సీ కెమిస్ట్రీలలో 50 శాతం మార్కులపైబడి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అర్హులు ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.



బొమ్మినంపాడులో వరినాట్లు పరిశీలిస్తున్న జేడిఏ, ఏడీఏ

15లోగా ఈ-క్రాప్ నమోదు చేయించాలి : జేడీఏ

ముదినేపల్లి/మండవల్లి, ఆగస్టు 21 : ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న ప్రయోజనాలు లభిస్తాయని ఆ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ షేక్ హబీబ్ బాషా స్పష్టం చేశారు. ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు, అల్లూరు, సింగరాయపాలెం, రాజానగరం తదితర గ్రామాల్లో ఆయన ఏడీఏ వెంకటమణి, ఏవో వేణుమాధవ్‌తో కలసి బుధవారం పర్యటించి ఈ క్రాప్ నమోదు తీరును పరిశీలించారు. ఈ క్రాప్ నమోదుకు సెప్టెంబరు 15 వరకు గడువు ఉందని, ఈ లోగా ప్రతి రైతు తమ పంటను రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకుల ద్వారా నమోదు చేయించు కోవాలన్నారు. ఆయా గ్రామాల రైతులతో ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్మకాలకు, సబ్సిడీపై ఎరువులు, పురుగు మందులు ఇచ్చేందుకు ఈ క్రాప్ నమోదు తప్పని సరి అన్నారు. పలు చోట్ల పొలాల్లో వరి పైరుపై డ్రోన్ ద్వారా పురుగు మందులు నానో ఎరువు పిచికారీని పరిశీలించారు. సింగరాయపాలెంలో ప్రకృతి వ్యవసాయ విధానాన్ని పరిశీలించారు. గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని హబీబ్ బాషా పేర్కొన్నారు. మండవల్లి మండలం లింగాల, పెరికేగూడెం, కొర్లపాడు గ్రామాల్లో బుధవారం రైతులకు శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. శాస్త్రీయ విధానం ద్వారా చేపట్టే పలు అంశాలను ఆయన రైతులకు వివరించారు. ఏవో షేక్ జరీనా పాల్గొన్నారు.

చిరంజీవి యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా మదన్

ముదినేపల్లి, ఆగస్టు 21 : చిరంజీవి యువత కైకలూరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా ముదినేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మట్లపూడి మదన్, ముదినేపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా పెదగొన్నూరు గ్రామానికి చెందిన జనసేన నాయకుడు గుడిసేవ సురేష్ నియమితులయ్యారు. వీరికి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు వర్రె హనుమాన్ ప్రసాద్ బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ముసునూరు, ఆగస్టు 21: విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రీయ బాల సురక్ష జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర కృష్ణ అన్నారు. బుధవారం ముసునూరు బాలికల వసతి గృహం, అంగన్‌వాడీ కేంద్రం, జడ్పీ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. బాలికలకు అందిస్తున్న ఆహారం, వారి ఆరోగ్య స్థితిగతులు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు తదితర రికార్డులను పరిశీలించి, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. డాక్టర్ నరేంద్రకృష్ణ మాట్లాడుతూ చిన్నారులు, బాలబాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలున్నా వెంటనే పీహెచ్‌సీల్లో చికిత్స పొందాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సీఈవోలకు జేసీ ప్రశంస



ముదినేపల్లి, ఆగస్టు 21 : 2023-24 సహకార ఆర్థిక సంవత్సరానికి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ముదినేపల్లి బ్రాంచి పరిధిలో సకాలంలో నూరు శాతం రుణాలను వసూళ్లు చేసినందుకు ముదినేపల్లి, ఉప్పరగూడెం పీఏసీఎస్‌ల సీఈవోలు, సిబ్బందిని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్, డిసిసిబి పిఐసి గీతాంజలి శర్మ ప్రశంసించారు. బుధవారం మచిలీపట్నం డీసీసీబీ సర్వసభ్య సమావేశంలో సీఈవోలు అల్లాడ దుర్గారావు, ఉద్దంటి వెంకటేశ్వర రావును జేసీ సత్కరించి ప్రశంసపత్రాలు, మెమెంటోలు అందజేశారు. బ్రాంచి మేనేజర్ కుమార్, ఉప్పరగూడెం పీఏసీఎస్ పీఐసీ వి.వి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల నిరసన

ముదినేపల్లి, ఆగస్టు 21 : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కంప్యూటరీకరణ ప్రక్రియలో అధికారుల ఒత్తిడిని నిరసిస్తూ సంఘాల ఉద్యోగులు, సహకార బ్యాంక్ ఉద్యోగులు సంయుక్తంగా బుధవారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ముదినేపల్లిలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ బ్రాంచి వద్ద ఉద్యోగులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పళ్లెం శ్రీనివాసరావు, నాయకులు అల్లాడ దుర్గారావు, ఎల్.ఎస్.బి.ప్రసాద్, డివిజనల్ క్రెడిట్ ప్రాసెసింగ్ సెంటర్ మేనేజర్ పేర్ని సురేష్‌బాబు, ముదినేపల్లి బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్ ఆంజనేయులు, ఇతర ఉద్యోగులు ప్రదర్శనలో పాల్గొన్నారు. సంఘాల కంప్యూటరైజేషన్‌లో సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని, సిబ్బందికి పనిభారం తగ్గించాలని, అధికారుల ఒత్తిడిని నివారించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.

కోల్‌కతా ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

నూజివీడు, ఆగస్టు 21: కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ హత్యాచారం ఘటనలో దోషులను శిక్షించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నూజివీడు పట్టణంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం జరిగింది. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ దోషులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. సీఐటీయూ అధ్యక్షుడు హనుమాన్లు, మహిళా సంఘం నాయకులు పద్మాంజలి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రామ సభలిలా..

కైకలూరు ఆగస్టు 21: మండలంలో ఈ నెల 23 నుంచి మండలంలోని అన్ని సచివాలయాల్లో ఉపాధి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. పనులు గుర్తింపు కోసం పర్యవేక్షణ అధికారులను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో భుజబలపట్నం, పల్లెవాడ పర్యవేక్షణ అధికారిగా ఇరిగేషన్ ఏఈ రాజగోపాల్, తామరకొల్లు, వేమవరప్పాడు గ్రామాలకు మండల వ్యవసాయాధికారిణి ఆర్. దివ్య, గోపవరం, రాచపట్నం గ్రామాలకు డ్రైనేజీ ఏఈ ఇందిరా ప్రియదర్శిని, ఆచవరం, వింజరం గ్రామాలకు ఐసీడీఎస్ ఆఫీసర్ దీప్తి, పెంచికలమర్రు, పందిరిపల్లిగూడెం గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి. నాగబాబు, దొడ్డిపట్ల, రామవరం గ్రామాలకు పంచాయతీరాజ్ ఏఈ ఎండీ సాధిక్‌బాషాను నియమించామని ఆయా గ్రామసభల్లో గ్రామస్థులు సైతం పెద్దఎత్తున పాల్గొని ఎక్కువ పనులను గుర్తించాలని కోరారు.

చాట్రాయి: మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 23వ తేదీన జరిగే ఉపాధి హామీ ప్రత్యేక గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ గ్రామసభల నిర్వహణకు 9 మంది మండల స్థాయి అధికారులను నియమించామని, ఒక్కో అధికారి ఉదయం 10 గంటలకు ఒక గ్రామసభ, మధ్యాహ్నం 2 గంటలకు మరో గ్రామసభ నిర్వహిస్తారని చెప్పారు. ఎంఈవో బ్రహ్మచారి బూరుగ్గూడెం, మర్లపాలెం గ్రామాల్లో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి చిన్నంపేట, పోతనపల్లి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రఘుబాబు నరసింహారావుపాలెం, పర్వతాపురం, పీఆర్ ఏఈ కృష్ణ చీపురుగూడెం, కోటపాడు, ఈవోపీఆర్డీ నాగరాజు పోలవరం, చాట్రాయి, వ్యవసాయాధికారి శివశంకర్ ఆరుగొలనుపేట, జనార్ధనవరంలో గ్రామసభలు నిర్వహిస్తారు. ఐకేపీ ఏపీఎం శేఖర్ చనుబండ, కృష్ణారావుపాలెం, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరరావు చిత్తపూరు, కొత్తగూడెం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గాయత్రి తుమ్మగూడెం, సోమవరం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తారని కూలీలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు గ్రామసభల్లో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు చవటపల్లి సర్పంచ్ చౌటుపల్లి లక్ష్మి అధ్యక్షతన 2024-25 సంవత్సరానికి ఉపాధి పథకం ద్వారా చేపట్టే పనులు గుర్తించేందుకు గ్రామసభ జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి బొల్లినేని ప్రసాద్ తెలిపారు. గ్రామస్థులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, ఎంపీటీసీలు, పాలకవర్గ సభ్యులు, రైతులు, రైతు కూలీలు, ఉపాధి కూలీలు పాల్గొనాలన్నారు.

బదిలీల్లో సిఫార్సు

(ఐదో పేజీ తరువాయి)

కొందరు రెచ్చిపోయి వ్యవహరించేవారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఎండోమెంట్స్‌లోనూ బదిలీలు పెద్ద ఎత్తున జరిగే అవకాశం స్పష్టంగా ఉంది. అసలు ఎండోమెంట్‌లో బదిలీలంటేనే అందరికీ పండగే. ఆది నుంచి ఇప్పటివరకు వీరి బదిలీల్లో అత్యధిక జోక్యం ఉంటుంది. పొలిటికల్ సిఫార్సులు అధికారులకు తలనొప్పిగానే ఉంటాయి. ఈసారి అదే జరగ బోతుంది. వివిధ దేవస్థానాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా ఉంటున్న అత్యధికుల్లో కొందరికి ఇప్పటికే ఐదేళ్ల కాలపరిమితి దాటింది. వీరిని విధిగా బదిలీ చేయాల్సి ఉండడంతో గ్రేడ్‌ల ప్రకారం ఆయా దేవాలయాల్లో నియమించాల్సి ఉంది. వీటి కోసమే కొందరు సిఫార్సులవైపు మొగ్గు చూపుతున్నారు.

గడువు ముగిసినా.. టోల్ బాదుడు

(ఐదో పేజీ తరువాయి)

ఉన్నాయి. దేశంలో పారిశ్రామిక వాడల్లో ఎక్కడా టోల్ ఫీజు వసూలు చేయడం లేదు. ఒక్క ఏలూరులోని సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోనే ముక్కుపిండి టోల్ ఫీజులు వసూలు చేయడం గమనార్హం. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోకి వెళ్లాలంటే గతంలో ఐదు మార్గాల నుంచి వెళ్లేవారు. ప్రస్తుతం నాలుగు మార్గాలను మూసివేయగా ప్రస్తుతం ఒక్కరోడ్డు ద్వారానే రాకపోకలు సాగుతున్నాయి. ఇటీవల పారిశ్రామిక ప్రగతిపై జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పారిశ్రామికవేత్తలు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2014లో సొసైటీ గడువు ముగిసింది. అసలు ఆఖరిసారిగా జరిగిన ఎన్నిక, ప్రస్తుతం సొసైటీ ఉందా? లేదా? ఉంటే సభ్యులు ఎవరు? టోల్ గేట్ ఎప్పుడు ఏర్పాటు చేశారు? దీనికి హెడ్ ఆఫీస్ అనుమతి ఉందా, ఉంటే దానికి సంబంధించిన జీవో కాపీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. టోల్‌గేట్ నిర్వహణ ఏ విధంగా నిర్వహించాలి, టోల్‌గేట్‌పై వచ్చిన ఆదాయాన్ని ఏ విధంగా ఉపయోగిస్తున్నారు. టోల్‌గేట్ ఏర్పాటు ఐఏఎల్‌ఏ పారిశ్రామిక వేత్తల అభిప్రాయం తీసుకున్నారా? అంగీకార పత్రం ఇవ్వాలని అప్పట్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఎన్ని ప్లాట్లు మంజూరు చేశారు? ఇప్పటివరకు ఎన్ని ఏర్పాటు అయ్యాయి? ప్రస్తుతం రన్నింగ్‌లో ఉన్న పరిశ్రమలు, ఏపీఐఐసీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను లేఅవుట్ చేసిన సంవత్సరం, జనరల్ బాడీ సమావేశం చివరిసారి ఎప్పుడు జరిగింది? సంబంధిత సమాచారం తమకు అందివ్వాలంటూ ప్రశ్నలు లేవనెత్తారు. ఇదే విషయంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్‌ను, పరిశ్రమల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్టు తెలిపారు. అంతేకాకుండా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో టోల్‌ఫీజు వసూళ్లు కాకుండా ఎస్టేట్‌లో కమర్షియల్‌గా కొన్ని షాపులకు కేటాయించారని, వీటిపై కూడా పూర్తి విచారణ చేయాలంటూ ఎస్టేట్‌లోని పరిశ్రమల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

వృద్ధులను ఆదరించాలి

ముసునూరు, ఆగస్టు 21: వృద్ధులను ఆదరించాలని సిస్టర్ సుధారాణి అన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ముసునూరు ప్రేరణాలయ సోషల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సిబ్బంది వృద్ధులను సన్మానించి, పండ్లు అందజేశారు. సిస్టర్ సుధారాణి మాట్లాడుతూ ఆత్మీయ స్పర్శ కోసం పరితపించే వృద్ధులను ఆదరించాలని, వృద్ధుల అనుభవం, జ్ఞానం నేటి యువతకు మార్గదర్శమన్నారు. సంస్థ సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదానం



నూజివీడు టౌన్, ఆగస్టు 21: చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కృష్ణా జిల్లా చిరంజీవి యువత జాయింట్ సెక్రటరీ సత్రపు సుధీర్ ఆధ్వర్యంలో రాజీవ్ సర్కిల్ వద్ద ఉన్న జనసేన కార్యాలయంలో ఏలూరు రెడ్ క్రాస్ సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 32 మంది రక్తదానం చేశారు. జనసేన నాయకులు బొబ్బిలి శ్రీకాంత్, తోట వెంకట్రావ్, పాశం నాగబాబు, సూరిశెట్టి శివ, ఏనుగుల చక్రి తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి ఎస్సైగా శుభ శేఖర్

ఆగిరిపల్లి, ఆగస్టు 21: ఆగిరిపల్లి నూతన ఎస్సైగా కె.శుభశేఖర్‌ను నియమిస్తూ ఎస్పీ శివకిషోర్ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఆగిరిపల్లి ఎస్సైగా పనిచేసిన బి.సురేంద్రకుమార్‌ను వీఆర్‌కు వెళ్లారు.

సీపీఎం నాయకుడు ఎలీషా జనసేనలో చేరిక

నూజివీడు, ఆగస్టు 21: సీపీఎం నూజివీడు మండల మాజీ కార్యదర్శి, నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మోచర్ల ఎలీషా సీపీఎంకు రాజీనామా చేసి బుధవారం జనసేన పార్టీలో చేరారు. నూజివీడులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ, యర్రంశెట్టి రాము, ముమ్మలనేని సునీల్‌ల సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ ఎలీష 15 ఏళ్ళుగా సీపీఎంలో ఉన్నారని, అలాంటి అనుభవజ్ఞుడు తమ పార్టీలోకి రావడం హర్షణీయమన్నారు.

భూ కేటాయింపు ఆరోపణలపై విచారణ

మండవల్లి ఆగస్టు 21 : మండలంలోని పులపర్రు పంచాయతీ పరిధిలోని అసైన్డ్ భూమి అక్రమ కేటాయింపు జరిగినట్లు వచ్చిన ఆరోపణపై డీఎల్పీవో కె. పూర్ణచంద్రరావు బుధవారం విచారణ చేపట్టారు. బుధవారం పంచాయతీ తీర్మానం ద్వారా భూ బదలాయింపు జరిగినట్లు వచ్చిన ఆరోపణ పరిశీలించారు. అయితే పంచాయతీ తీర్మానాల్లో ఎక్కడా భూమిని ఎవరికీ కేటాయించినట్లు ధ్రువీకరించలేదని తేల్చి చెప్పారు.

మాంసం దుకాణాల తనిఖీ

ముదినేపల్లి, ఆగస్టు 21 : తూనికల కొలతల శాఖ అధికారులు బుధవారం ముదినేపల్లి మండలంలోని పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు జరిపారు. నూజివీడు డివిజన్ తూనికల కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు పలు మాంసం, పండ్ల దుకాణాలను తనిఖీ చేసి కొన్ని దుకాణాల్లో తూకాల్లో మోసం ఉన్నట్లు గుర్తించారు. ఆరు దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తూకాల్లో వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను ఆయన హెచ్చరించారు.